
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక





వంటవారు కావలెను

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయుచున్న టిఫిన్ మరియు మినిమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కల్గిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయువలెను. వసతి, భోజనం ఉచితం.

Contact : 9966665060



సంపుటి : 1 సంచిక : 275 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 20 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు


VOLUME : 01 ISSUE : 275 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 20 August 2024 PAGES : 8 PRICE : 5/-




## ట్రిపుల్ తలాక్‌తో ముస్లిం మహిళల
# పరిస్థితిని దయనీయం

- ట్రిపుల్ తలాక్‌ను నేరంగా పరిగణించే చట్టాన్ని సుప్రీంకోర్టులో సమర్థించిన కేంద్రం
- ఈ ఆచారంతో ముస్లిం మహిళల పరిస్థితిని దయనీయంగా మార్చిందని కేంద్రం
- ట్రిపుల్ తలాక్‌కు సంబంధించి చట్టంలో శిక్షార్హమైన నిబంధనలు లేవని వెల్లడి
- బాధిత మహిళల భర్తలపై చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయిందన్న కేంద్రం
- ట్రిపుల్ తలాక్ విడాకులను నిరోధించేందుకు కఠిన నిబంధనలు అవసరమన్న కేంద్రం

*ట్రిపుల్ తలాక్ బాధితులు పోలీసులను ఆశ్రయించడం తప్ప, మరో మార్గం లేకపోవడం... చట్టంలో శిక్షార్హమైన నిబంధనలు లేకపోవడంతో బాధిత మహిళల భర్తలపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయిందని వెల్లడించింది. దీంతో పోలీసులు నిస్సహాయంగా మారిపోయారని పేర్కొంది. ట్రిపుల్ తలాక్ విడాకులను నిరోధించేందుకు కఠినమైన నిబంధనలు అవసరమని పేర్కొంది.ల*



## దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా
# ఎలక్ట్రానిక్ పాలసీ

### 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

### ఫాక్స్ కాన్ ప్రతినిధులతో ఐటీ శాఖ మంత్రి లోకేష్ సమావేశం

**అమరావతి**

దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఎలక్ట్రానిక్, ఈవీ పాలసీని తీసుకొస్తామని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఉండవల్లి నివాసానికి చేరుకున్న ఫాక్స్ కాన్ బందానికి ఎదురెళ్లి లోకేష్ స్వాగతం పలికారు. కంపెనీ ప్రతినిధులకు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను వివరించారు. 2014 నుండి 2019 వరకూ రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించడానికి తీసుకున్న చర్యలు, తీసుకొచ్చిన ఎలక్ట్రానిక్స్, ఈవీ పాలసీల గురించి వివరించారు. కియా కంపెనీని రాష్ట్రానికి తీసుకొచ్చిన విధానాన్ని ఒక - మిగతా 3లో

## స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు
# ఇప్పుడు సమయం వచ్చింది

- శ్రీ సిటీ కాస్ట్ ఎఫెక్టివ్ ప్రోడక్ట్స్ కు ఇండస్ట్రీయల్ జోన్ కావాలి:- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- తిరుపతి జిల్లా శ్రీసిటీలో వివిధ ప్రాజెక్టులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- శ్రీసిటీలో 15 సంస్థల కార్యకలాపాలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- శ్రీసిటిలో 7 పరిశ్రమలకు శంకుస్థాపన, మరో 5 కంపెనీలతో రూ.1,213 కోట్ల పెట్టుబడికి ఒప్పందాలు
- రూ.900 కోట్ల పెట్టుబడితో 2,740 మందికి ఉపాధి అవకాశాలు..
- మొత్తంగా 15,280 మందికి ఉపాధి అవకాశాలు
- శ్రీసిటీలో ఫైర్ స్టేషన్ ప్రారంభం, పోలీస్ స్టేషన్ కు శంకుస్థాపన
- శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో పలు కంపెనీల సీఈవోలతో సీఎం చంద్రబాబు సమావేశం




**షణ్ముఖ వెలుగు, శ్రీసిటీ:-**

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు గా పారిశ్రామికరంగం వెళ్లాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఇప్పుడు సమయం వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. శ్రీ సిటీ కాస్ట్ ఎఫెక్టివ్ ప్రొడక్టివ్ ఇండస్ట్రీయల్ జోన్ కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తిరుపతి జిల్లా శ్రీసిటీలో వివిధ ప్రాజెక్టులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పలు సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. సోమవారం శ్రీసిటీలో 15 సంస్థల కార్యకలాపాలు ప్రారంభించిన సీఎం...మరో 7 పరిశ్రమలకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా 5 కంపెనీలతో రూ.1,213 కోట్ల పెట్టుబడికి కొత్తగా ఒప్పందాలు చేసుకున్నారు. - మిగతా 3లో

# మరోసారి విదేశీ పర్యటనకు ప్రధాని మోదీ



- ఈ నెల 23న జెలెన్ స్కీతో కీలక భేటీ
- రేపు, ఎల్లుండి పోలెండ్‌లో పర్యటించనున్న మోదీ
- అనంతరం ఉక్రెయిన్‌లో పర్యటన
- 30 ఏళ్ల తర్వాత ఉక్రెయిన్ కు భారత ప్రధాని



# కెమెరా చేతపట్టిన సీఎం చంద్రబాబు

### వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఫొటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు చెప్పిన సీఎం

**అమరావతి**

వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఉండవల్లిలోని తన నివాసంలో వివిధ దిన పత్రికల్లో పనిచేస్తున్న ఫొటో జర్నలిస్టులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా ఫొటో గ్రాఫర్ల చేతిలో ఉన్న కెమేరాను తీసుకుని స్వయంగా సీఎం క్లిక్ మనిపించారు. మీడియాలో ఫోటోగ్రఫీ విభాగంలో విధులు చాలా కష్టతరమని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి ఈ రంగంలో ప్రతిభ చూపుతున్న వారిని అభినందించారు. నాణ్యమైన సేవలతో ఫొటోగ్రఫీ రంగం బాగుండాలని సిఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న ఫొటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో ప్రజలు, అధికారులు
# మనస్ఫూర్తిగా పాల్గొనాలి

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- ఈ నెల 23న రాష్ట్రంలోని 13,326 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నాం
- గ్రామసభ గురించి ముందుగానే దండోరా వేసి ప్రజలకు తెలపాలి
- 2024-25లో చేపట్టే ఉపాధి పనులపై గ్రామసభ ఆమోదం ఉండాలి
- గ్రామ సభల నిర్వహణపై పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ నెల 23వ తేదీన గ్రామ సభల నిర్వహణ చేపట్టాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. ఏపీ సచివాలయం నుంచి సోమవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన పనుల ఆమోదం కోసం గ్రామ సభ నిర్వహణ, అందుకు సంబంధించిన - మిగతా 3లో



## ఎక్కడ చూసినా
# భూ సమస్యలపై ఫిర్యాదులే!

### గ్రామ సభల నిర్వహణ ద్వారా వాటికి పరిష్కారం చూపుతాం

### రాష్ట్ర టీడీపీ కార్యాలయంలో వినతులు స్వీకరించిన మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి**

రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ సమస్యలపై బాధితులు ఫిర్యాదు చేస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. సోమవారం ఆయన టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. - మిగతా 3లో

షణ్ముఖ
# వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
2 | మంగళవారం 20 ఆగస్టు 2024

# దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎలక్ట్రానిక్ పాలసీ

-మొదటిపేజీ తరువాయి

కేస్ స్టడీ గా వివరించారు. ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా రాయితీలు కల్పించే విధానం కూడా రూపొందిస్తున్నామని చెప్పారు. త్వరలోనే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈవీ, ఎలక్ట్రానిక్ పాలసీలు తీసుకురాబోతున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు గారి చొరవతో 2014 నుండి 2019 వరకూ అనేక కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయి. అందులో ఫాక్స్ కాన్ కూడా ఒకటి. 14 వేల మంది మహిళలకు నాడు మీరు ఉద్యోగాలు కల్పించారు. ఇప్పుడు ఫాక్స్ కాన్ ఇండియా తన కార్యకలాపాలను విస్తరించాలని చూస్తోంది. అందులో భాగంగా కేవలం ఒక ప్లాంట్ పెట్టాలని నేను మిమ్మల్ని కోరడం లేదు. ఫాక్స్ కాన్ మెగా మ్యానుఫ్యాక్చరింగ్ సిటీ నిర్మాణం చేయాలని కంపెనీ ప్రతినిధులను లోకేష్ కోరారు. ఫాక్స్ కాన్ మెగా సిటీ ఏర్పాటుకు అవసరమైన పూర్తి సహకారం తాము అందిస్తామని లోకేష్ అన్నారు. ప్రజా ప్రభుత్వంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆ లక్ష్య సాధనలో ప్రధాన భూమిక పోషించాలని లోకేష్ ఫాక్స్ కాన్ ప్రతినిధులను కోరారు. అనుమతుల నుండి ఉత్పత్తి వరకూ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. మీకు ఎలాంటి సహకారం కావాలన్నా నేనే స్వయంగా రంగంలోకి దిగుతానని వారికి లోకేష్ భరోసా



కల్పించారు. ఫాక్స్ కాన్ మెగా సిటీ ఏర్పాటుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని అన్నారు. ఫాక్స్ కాన్ కంపెనీ ఇండియన్ రిప్రజెంటేటివ్ వి.లీ మాట్లాడుతూ.. పెట్టుబడులు ఆకర్షణలో సీఎం చంద్రబాబు చూపించే చొరవను కొనియాడారు. ఏపీతో తమకు మంచి అనుబంధం ఉందని.. కానీ గత ఐదేళ్లలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నామని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తమకు అనేక ప్లాంట్లు ఉన్నాయని, ఇండియాలో భారీ ఎత్తున కార్యకలాపాలు విస్తరించే ఆలోచనలో ఉన్నామని తెలిపారు. త్వరలోనే తమ బందం ఏపీ అధికారులతో చర్చించి.. ఎలక్ట్రానిక్ వాహనాలు, సెమీ కండక్టర్లు, డిజిటల్ హెల్త్, మ్యానుఫ్యాక్చరింగ్ కంపోనెంట్స్ తయారీకి సంబంధించిన ప్లాంట్ల ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామని అన్నారు. మీ 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యానికి మా వంతు సహకారం అందిస్తామని లీ, లోకేష్ తో అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి ఉద్యోగాలు కల్పించేందుకు ఫాక్స్ కాన్ ప్రతినిధులు సూత్రప్రాయంగా అంగీకరించారు. త్వరలోనే తమ బందం పర్యటించి పూర్తిస్థాయి ప్రణాళికతో మీ ముందుకు వస్తుందని కంపెనీ ప్రతినిధులు లోకేష్ కు వివరించారు. ప్రభుత్వం తరపున మీకు పూర్తి సహకారంతో పాటు వీలైనంత త్వరగా కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించేందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తామని లోకేష్ కంపెనీ ప్రతినిధులతో అన్నారు. ఈ సమావేశంలో ఫాక్స్ కాన్ ఇండియన్ రిప్రజెంటేటివ్ వి.లీ, డైరెక్టర్ టూ ఫాక్స్ కాన్ ఛైర్మన్ ఆఫీస్ సెంథిల్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ భరత్ దండి, మేనేజర్ హానా వాంగ్, మేనజర్ వెక్టర్ చెన్, అసిస్టెంట్ మేనేజర్ గ్యారీ, ఐటి, ఎలక్ట్రానిక్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరబ్ గౌర్ పాల్గొన్నారు.

# స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఇప్పుడు సమయం వచ్చింది








-మొదటిపేజీ తరువాయి

మొత్తంగా మొత్తంగా 15,280 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. దీంతోపాటు శ్రీసిటీ చిరకాల వాంఛ అయిన ఫైర్ స్టేషన్ ను ప్రారంభించి, పోలీస్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో పలు కంపెనీల సీఈవోలతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, పెట్టుబడులపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఈరోజు ఒకేచోట 30 కంపెనీల ప్రతినిధులతో భేటీ కావడం గొప్ప విషయం. శ్రీసిటిలో 8 వేల ఎకరాల్లో పారిశ్రామిక జోన్లు ఏర్పాటయ్యాయి. ఇక్కడ 220 కంపెనీల ఏర్పాటుకు అవకాశం ఉంది. సెజ్, డొమెస్టిక్ జోన్, ఫ్రీ ట్రేడ్ జోన్ ఇక్కడ ఏర్పాటయ్యాయి. ఆటోమేటివ్, ఎలక్ట్రానిక్స్, ఎఫ్ఎంసీజీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వచ్చాయి. శ్రీసిటీలో 4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించడం, 4 బిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించడం గొప్ప విషయం అన్నారు."1991లో దేశంలో ఎకనమిక్ రిఫార్మ్స్ మొదలయ్యాయి. 1995లో నేను తొలిసారి ముఖ్యమంత్రి అయ్యాను. ఇప్పుడు నాల్గోసారి సీఎం అయ్యాను. నేను 1995లో ఉమ్మడి రాష్ట్రంలో ఎకనమిక్ రిఫార్మ్స్ స్టార్ట్ చేశాను. అప్పట్లోనే విజన్ 2020కి రూపకల్పన చేసి అమలు చేశాం. పెట్టుబడులు రాబట్టేందుకు పలు దేశాల్లో పర్యటించాను. భారత్‌ను ఐటీ ప్రపంచపటంలో నిలిచేలా చేస్తుందని ఆనాడే చెప్పాను. ఈరోజు రిజల్ట్ అందరూ చూస్తున్నారు. పీ3 మోడల్ లో హైటెక్ సిటీ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. హైదరాబాద్‌లో అత్యుత్తమ మౌలిక సౌకర్యాలు కల్పించాం" అని అన్నారు."శ్రీసిటీని స్పెషల్ ఎకనమిక్ జోన్‌గా గుర్తించాం. 30 దేశాలు శ్రీసిటీలో పరిశ్రమల ద్వారా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. పారిశ్రామికవేత్తలు ఉపాధి, సంపద సృష్టిస్తున్నారు. పరిశ్రమల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. సంపద సృష్టి ద్వారా సంక్షేమం, సాధికారతకు దోహదపడుతుంది. చెన్నై, కృష్ణపట్నం, తిరుపతి ప్రాంతాలకు శ్రీసిటీ దగ్గరగా ఉంది. శ్రీసిటీని అత్యుత్తమ ఎకనమిక్ జోన్‌గా తయారు చేయాలనేది నా ఆలోచన. శ్రీసిటీ






ఐజీబీసీ గోల్డెన్ రేటింగ్ గుర్తింపు వచ్చేలా కృషి చేస్తున్నాం. శ్రీసిటీకి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. శ్రీసిటీని అత్యంత అనుకూల నివాసయోగ్య ప్రాంతంగా మారుస్తాం. పచ్చదనం కోసం వంద శాతం వర్షం నీటి సంరక్షణకు చర్యలు చేపడతాం. వీలైనంత వరకు ఉత్పత్తి, లాజిస్టిక్ ధరలు తగ్గించాలి, ఆ దిశగా ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతుంది అని అన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తులు చేసేందుకు శ్రీ సిటీ వేదిక కావాలని సీఎం అన్నారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నాలుగేళ్లు నెంబర్ వన్ గా ఉన్నాం. 2029 నాటికి భారతదేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదుగుతుంది. నాకు నమ్మకం ఉంది. భారతీయులు ప్రతి రంగంలోనూ సృష్టికర్తలుగా ఉన్నారు. ప్రపంచంలోని ప్రతి నలుగురు ఐటీ ఉద్యోగుల్లో ఒకరు భారతీయులు ఉంటారు. ప్రతి నలుగురు ఐటీ ఉద్యోగుల్లో ఒకరు ఆంధ్రప్రదేశ్ నుంచి ఉంటారు. అదీ ఆంధ్రప్రదేశ్ సామర్థ్యం. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా ఏ రంగం చూసుకున్నా అందులో ఇండియన్స్ ఉంటున్నారు. ఇప్పటికే మేము విజన్ 2047 లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. రానున్న 25 సంవత్సరాల్లో 15 శాతం వృద్ధి రేటు మా లక్ష్యం. జీరో పావర్టీ సాధించే దిశగా అడుగులు వేస్తున్నాం. పీ4 మోడల్ అమలు చేస్తున్నాం. టాప్ 10 శాతంలో ఉన్నవారు కింది 20 శాతంలో ఉన్నవారికి సాయం అందించాలి. డెమోగ్రఫిక్ మేనేజ్‌మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తాం. పరిశ్రమలకు ఇబ్బంది లేకుండా లా అండ్ ఆర్డర్ అమలు చేస్తాం. అనుకూల వాతావరణం కల్పిస్తాం. డ్రగ్స్, గంజాయి





నిర్మూలిస్తాం. శాంతి భద్రతల విషయంలో జీరో టాలరెన్స్ మా లక్ష్యం. నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు కోనేటి ఆదిమూలం, విజయశ్రీ, డీజీపీ ద్వారకా తిరుమల రావు, డిజాస్టర్ మేనేజ్ మెంట్,ఫైర్ సర్వీసెస్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ , ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, శ్రీసిటీ యాజమాన్యం, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఎందుకిలా

జగన్ సీనియర్లకు పిలిచి మాట్లాడడం లేదా?వారిని అసలు పట్టించుకోవడం లేదా? ఎన్నికల్లో చూద్దాంలే అని ధీమాతో ఉన్నారా? తనకు జనంతో పని.. నేతలతో లేదనుకుంటున్నారా? అందుకే ఒక్కొక్కరు పార్టీకి దూరమవుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఎన్నికల ఫలితాల అనంతరం చాలామంది నేతలు పార్టీకి దూరమయ్యారు. విజయవాడ ఎంపీగా పోటీ చేసిన కేశినేని నాని క్రియాశీలక రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. సినీ నటుడు అలీ తనకు వైసీపీతో సంబంధం లేదని తేల్చి చెప్పారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పార్టీకి గుడ్ బై చెప్పారు. గుంటూరుకు చెందిన కిలారి రోశయ్య, మద్దాలి గిరి వంటి వారు పార్టీని వీడారు. తాజాగా ఆళ్ల నాని పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. కానీ వీరెవరితోనూ జగన్ నేరుగా మాట్లాడలేదని తెలుస్తోంది. జనంతో తన పని అని.. నాయకులతో పని లేదన్నట్టు జగన్ వ్యవహరిస్తున్నారు. మళ్లీ పార్టీ పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తే నేతలు వారే దారిలోకి వస్తారని అంచనా వేస్తున్నారు. అందుకే పెద్దగా పట్టించుకోవడంలేదని తెలుస్తోంది. పార్టీ నుంచి వెళ్ళిపోతామన్నవారికి అడ్డుకోవడం వేస్ట్ అని.. వారిని బతిమిలాడి తెచ్చినా పార్టీలో వారు ఉండరు అన్నది హై కమాండ్ అభిప్రాయం. అయితే అధికారంలో ఉన్నప్పుడు ఈ తరహా అభిప్రాయం నిజమే. కానీ వైసీపీ ఇప్పుడు ప్రతిపక్షం. అందులోనూ ఘోర ఓటమి ఎదురైన సమయం. ఇప్పుడు జాగ్రత్తగా అడుగులు వేయకపోతే పార్టీకి మరింత ముప్పు తప్పదు.వైసిపి తో పాటు అధినేత పై మంచి అభిప్రాయం ఉన్నవారు ప్రస్తుతం గుంభనంగా ఉన్నారు. కానీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ వైఖరితో బాధపడిన వారు, నచ్చని నేతలు ఇప్పుడు బయటపడుతున్నారు. పార్టీ నుంచి బయటకు వెళ్తున్నారు. ఇక అధినేత వైఖరిలో మార్పు రాదని.. పార్టీ మళ్లీ పూర్వవైభవం సాధించినా తమ వరకు ప్రయోజనం ఉండదని భావిస్తున్న నేతలు పార్టీకి గుడ్ బై చెబుతున్నారు.గెలిస్తే తన విజయమని చెప్పుకునే స్థితిలో జగన్ ఉంటారు. ఓడిపోతే మాత్రం మిగతా నేతల వైఫల్యం అని చెప్పుకొస్తారు. చాలామంది నేతలు రుచి చూశారు వైసీపీలో. పార్టీ గెలిచినప్పుడు విధులు ఉండవు.. నిధులు ఉండవు. అంతకంటే మించి విలువ ఉండదు. అటువంటి పార్టీలో కొనసాగడం దండగ అన్న అభిప్రాయం చాలామంది వైసిపి నేతల్లో ఉంది.ఆళ్ల నాని లో అసంతృప్తి ఇప్పటిది కాదని తెలుస్తోంది. 2022లో మంత్రి పదవి నుంచి తప్పించారు. దీంతో ఆయనకు హై కమాండ్ తో గ్యాప్ ఏర్పడింది. 2024 ఎన్నికల్లో టికెట్ ఇచ్చేందుకు కూడా ముప్పు తిప్పలు పెట్టారు. ఆళ్ల నాని ఇబ్బంది పడ్డారు. కానీ పార్టీ మారడానికి ఇష్టపడలేదు. ఇప్పుడు అందరు మాదిరిగానే ఓడిపోయారు.

## గ్రామసభల్లో ప్రజలు, అధికారులు మనస్ఫూర్తిగా పాల్గొనాలి

-మొదటిపేజీ తరువాయి

విధి విధానాలపై పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పథకం పరిధిలో 46 రకాలైన పనులు చేపట్టవచ్చని అన్నారు. ఈ నెల 23న రాష్ట్రంలోని 13,326 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామసభ గురించి ముందుగానే దండోరా వేసి ప్రజలకు తెలపాలని అధికారులను ఆదేశించారు. ఏడాదిలో 100 రోజులు ఉపాధి పనుల కల్పనపై అవగాహన పెంచాలని సూచించారు. 2024-25లో చేపట్టే ఉపాధి పనులపై గ్రామసభ ఆమోదం ఉండాలని పేర్కొన్నారు. గ్రామసభల్లో ప్రజలు, అధికారులు మనస్ఫూర్తిగా పాల్గొనాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. గ్రామ సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులు భాగస్వాములు కావాలని సూచించారు. ఉపాధి హామీ పనుల నాణ్యత విషయంలో రాజీపడవద్దని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా రూ. వేల కోట్లు నిధులు వెచ్చిస్తున్నామని వివరించారు. ప్రతి రూపాయి బాధ్యతతో వ్యయం చేయాలని.. ఉపాధి హామీ పథకం లక్ష్యం అందుకోవాలని సూచించారు. జిల్లా స్థాయి అధికారుల నుంచి, మండల, గ్రామ స్థాయిలో ఉన్న అధికారులు ఈ పథకం పనులు అమల్లో బాధ్యత తీసుకోవాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. సోషల్ ఆడిట్ విభాగం పకడ్బందీగా వ్యవహరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సచివాలయం నుంచి పీఆర్, ఆర్డీ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో 26 జిల్లాల నుంచి జడ్పీ సీఈవోలు, డీపీఓలు, డ్వామా పీడీలు, మండలాల నుంచి ఎంపీడీఓలు, ఈవో పీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం ఏపీఓలు హాజరయ్యారు.

## ఎక్కడ చూసినా భూ సమస్యలపై ఫిర్యాదులే!

-మొదటిపేజీ తరువాయి

అనంతరం మాట్లాడుతూ.. ఎక్కడ చూసినా భూ సమస్యలపైనే ఫిర్యాదులు వస్తున్నాయని, త్వరలోనే గ్రామాలకు రెవెన్యూ అధికారులను పంపించి వాటిని గ్రామసభల్లో పెడతామన్నారు. అమరావతి: గత ప్రభుత్వం వ్యవస్థలను నాశనం చేసిందని మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. భూరికార్డులను తారుమారు చేశారని మండిపడ్డారు. ఎక్కడ చూసినా భూ సమస్యలపైనే ఫిర్యాదులు వస్తున్నాయని, త్వరలోనే గ్రామాలకు రెవెన్యూ అధికారులను పంపి వాటిని గ్రామసభల్లో పెడతామని చెప్పారు. రవాణా శాఖలో దోపిడీ కోసం 5 జోన్లు ఏర్పాటు చేశారని ఆరోపించారు. వాటిపై విచారణ చేపడతామన్నారు. తప్పు చేసిన వాళ్లు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఈ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండబోవని స్పష్టం చేశారు.

## అంతా బెంగళూరు నుంచే ...
## తాడేపల్లి నుంచి షిఫ్ట్....

**కడప :** జగన్ ఎందుకో ఏపీలో ఉండేందుకు పెద్దగా ఇష్టపడటం లేదు. పని ఉంటే మాత్రమే తాడేపల్లి ప్యాలెస్ కు వస్తున్నారు. పని ముగిసిన వెంటనే బెంగళూరు వెళుతున్నారు. తాడేపల్లి ప్యాలెస్ అంత సేఫ్ కాదని భావిస్తున్నట్లు ఉన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఉంది. తనపై నిఘా ఉంటుందని భావిస్తున్నట్లు ఉన్నారు. అందుకే ఇక్కడ ఎటువంటి రాజకీయ కార్యకలాపాలు జరపకూడదని భావిస్తున్నారు. నేరుగా బెంగళూరు నుంచి చేసుకుంటే పెద్దగా ఇబ్బంది ఉండదని.. అదే హైదరాబాద్ అయితే చంద్రబాబుకు అనుకూల ప్రభుత్వం అక్కడ ఉందని అంచనా వేస్తున్నారు. అందుకే ఎన్నికల్లో ఓడిపోయిన నాటి నుంచే బెంగళూరు యలహంక ప్యాలెస్ నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. నెలలో మూడు వారాలపాటు అక్కడే ఉంటున్నారు. మధ్యలో రకరకాల కారణాలు చూపి తాడేపల్లి ప్యాలెస్ కి వస్తున్నారు. చిన్న చిన్న పనులు చూసి మళ్ళీ బెంగళూరు వెళుతున్నారు. గత రెండు నెలల్లో పదిసార్లు బెంగళూరు వెళ్లారు. తాడేపల్లి ప్యాలెస్ కంటే అక్కడే ఎక్కువ రోజులు గడిపారు. జగన్ రాజకీయాల స్టైల్ వేరు. మొన్న ఆ మధ్యన తన అస్మదీయులైన ఐఏఎస్,ఐపీఎస్ అధికారులను పిలిపించుకొని బెంగళూరులో మాట్లాడారట. దాని ఫలితమే సాధారణ పరిపాలన శాఖలో రిపోర్ట్ చేసిన అధికారులకు ఏపీ సిఎస్ సరికొత్త ఆదేశాలు జారీ చేశారు. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యాలయంలో ఉండాల్సిందేనని తేల్చి చెప్పారు. వీరంతా రహస్యంగా బెంగళూరులో జగన్ ను కలవడమే ఇందుకు కారణంగా అధికార వర్గాల్లో చర్చ నడుస్తోంది.గత ఐదేళ్లలో జగన్ పుణ్యమా అని అధికార వర్గాల్లో కూడా ఒక గీత ఏర్పడింది. తనకోసం మాత్రమే పనిచేసే అధికారులకు పెద్దపీట వేశారు జగన్. అందుకే ఎక్కడో 15వ సీనియారిటీ ర్యాంకులో ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డి ని తెచ్చి ఈ రాష్ట్రానికి డిజిపి చేశారు.అస్మదీయ అధికారులకు పెద్ద పీటవేయడం, ఇష్టం లేని వారికి పోస్టింగ్ ఇవ్వకుండా తొక్కేయడం గత ఐదేళ్లుగా చూసాం. అటువంటి జగన్ అస్మదీయ అధికారులు ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారుప్రస్తుతానికి బెంగళూరు అయితే సేఫ్ జోన్ అని జగన్ భావిస్తున్నారు. ఇండియా కూటమి వైపు అడుగులు వేయడం ద్వారా కాంగ్రెస్ కు దగ్గరవుతున్నట్లు సంకేతాలు ఇస్తున్నారు.తద్వారా కర్ణాటకలో కాంగ్రెస్ప్రభుత్వాన్ని తనకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. బెంగళూరు నుంచి కార్యకలాపాలు, రాజకీయాలు చేయడం ప్రారంభించారు. అక్కడి నిఘా వర్గాల సాయాన్ని తీసుకుంటున్నారు. తద్వారా తన రాజకీయ అడుగులు టిడిపి కూటమి పార్టీలకు తెలియకూడదు అన్నది జగన్ ప్లాన్. అందుకే వ్యూహాత్మకంగా బెంగళూరు నుంచి పావులు కదపడం ప్రారంభించారుజగన్కు కేడర్ తో పనిలేదు. కేవలం ఎన్నికల వ్యూహంతోనే తతంగం జరపవచ్చని భావిస్తున్నారు. పైగా 40 శాతం ఓటింగ్ను సొంతం చేసుకున్నామన్న ధీమా ఆయనలో కనిపిస్తోంది. ఆ క్యాడర్ చిక్కుచెదరదన్న అతిధి మాతో ఆయన ఉన్నారు. అందుకే సొంత రాష్ట్రం లో ఉండి రాజకీయం చేయకపోయినా పర్వాలేదన్న నిర్ణయానికి వచ్చారు. అందుకే బెంగళూరును అడ్డగా చేసుకుని రాజకీయాలు చేస్తున్నారు.

## ఆగని ఆరాచకాలు...

**ఏలూరు :** సమాజంలో మనిషి మాయమవుతున్నాడు. జంతువును జంతువు వేటాడే ఆటవిక రాజ్యంగా సమాజం మారుతోంది. స్నేహం చేసిన పాపానికి.. స్నేహితుడి భార్యని చెరిచారు ముగ్గురు యువకులు. భర్త ఎదుటే ఆమెను తీసుకెళ్లి అత్యాచారం చేశారు. ఈ దారుణ ఘటన ఏలూరులో వెలుగు చూసింది. మూడు పోలీస్ స్టేషన్లకు కూత వేటు దూరంలో ఈ దారుణం జరిగింది. 15 రోజుల క్రితమే నగరానికి చేరుకున్న ఆ దంపతులు పగలంతా హోటల్లో పనిచేసి.. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే స్టేజీపై పడుకునేవారు. ఇల్లు అద్దెకు దొరికే వరకు అక్కడే గడుపుతున్నారు. ఇంతలో నగరానికి చెందిన ముగ్గురు యువకులు వారికి పరిచయమయ్యారు. వారు చిన్న చిన్న పనులు చేసుకుంటూ జులాయిగా తిరిగేవారు. ఈ క్రమంలో ఆ ముగ్గురు వీరికి పరిచయం అయ్యారు. ఆంధ్రప్రదేశ్లోని ఏలూరు నగరంలో మరో దారుణం చోటుచేసుకుంది. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఓ వివాహిత భర్తతో మద్యం తాగిన కొంతమంది యువకులు.. ఆ తర్వాత అతనిపై దాడి చేశారు. అనంతరం ఆమెపై అత్యాచారం చేశారు. ఏలూరు నగరంలో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ దారుణం చోటుచేసుకుంది. ఏలూరు నగరంలోని మూడు పోలీస్ స్టేషన్ లకు కొంత దూరంలోనే ఈ ఘటన జరిగింది.ఏలూరు వన్ టౌన్ రామకోటి ప్రాంతంలో పెదవేగి మండలం విజయరాయి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన రెండవ భార్యతో కలిసి నివాసం ఉంటున్నాడు. 15 రోజుల క్రితమే వీరు ఆ ప్రాంతానికి వచ్చారు. వీరిద్దరూ పగటిపూట ఆ నగరంలోని హోటల్ లో పనిచేస్తున్నారు. రాత్రి సమయంలో రామకోటి ప్రాంతంలోని కల్చరల్ ఆక్టివిటీస్ నిర్వహించే ఓ వేదికపై పడుకుంటున్నారు. అద్దెకు ఇల్లు దొరకపోవడంతో వారు గత కొద్ది రోజులుగా ఇలానే చేస్తున్నారు.ఈ దంపతులకు ఏలూరు నగరానికి చెందిన ముగ్గురు యువకులు ఇటీవల పరిచయం అయ్యారు. వారు కూడా చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. పనులు దొరకని సమయంలో ఖాళీగా రోడ్లపై తిరుగుతుంటారు. శుక్రవారం అర్ధరాత్రి ఈ ముగ్గురు యువకులు , విజయరాయి ప్రాంతానికి చెందిన వ్యక్తితో కలిసి మద్యం తాగారు. ఆ సమయంలో అటు పక్కనే అతడి భార్య పడుకుంది. మద్యం బాగా తాగిన తర్వాత ఆ ముగ్గురు యువకులు అతనిపై తీవ్రంగా దాడి చేశారు. అనంతరం పక్కనే పడుకుని ఉన్న అతడి భార్యను కొంత దూరం లాక్కుని వెళ్లారు. ఆమె ముఖంపై తీవ్రంగా దాడి చేశారు. అనంతరం అత్యాచారం చేశారు. వారు చేస్తున్న ఘాతుకాన్ని చూడలేక ఆమె భర్త కేకలు వేస్తూ రోడ్డుపైకి వచ్చాడు. అటుగా వెళుతున్న యువకుడికి విషయం చెప్పాడు. ఆ యువకుడు ఆ ఘటన స్థలానికి వెళ్ళగా నిందితులు ముగ్గురు పరారయ్యారు. ఆ బైక్ పై వచ్చిన యువకుడు డయల్ 100 కు కాల్ చేసినప్పటికీ పోలీసులు స్పందించలేదు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం



# వైసీపీ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన సాగునీటి ప్రాజెక్టులు

- సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడం కాదు...
- నిర్వహణకూ డబ్బులు ఖర్చు చేయలేదు
- రూ.5.40 కోట్లతో సోమశిల ప్రాజెక్టుకు తక్షణ మరమ్మతులు
- రాష్ట్రంలో ప్రాజెక్టుల మరమ్మతులకు
- రూ.300 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా
- సర్వేరాళ్లపై బొమ్మలకు, రిషికొండ ప్యాలెస్‌కు కోట్లు ఖర్చు పెట్టిన గత ప్రభుత్వం
- కీలకమైన సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది
- అనకాపల్లిలో విద్యార్థుల మృతికి కారణమైన సంస్థను మూసేస్తాం
- కారకులపై చర్యలు తీసుకుంటాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టును పరిశీలించిన సీఎం

4

## గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో

# పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

- వెనుకబడిన వర్గాలకు విద్య, వైద్యం, ఆరోగ్యం అందించడంలో
- సాంఘిక సంక్షేమ శాఖ పనితీరు కీలకం
- ఉపాధ్యాయులు, విద్యార్థులను సొంత పిల్లల్లా చూసుకోవాలి
- విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి
- త్వరలో ఎస్సీ విద్యార్థులకు ఉచితంగా డీఎస్సీ శిక్షణ
- సెప్టెంబర్ మొదటివారం నుంచి అన్ని జిల్లాల్లో పర్యటిస్తా
- మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 19) వెనుకబడిన వర్గాలకు విద్య, వైద్యం, ఆరోగ్యం అందించడంలో సాంఘిక సంక్షేమ శాఖ పనితీరు కీలకమని ఉద్యోగులు బాధ్యతతో పనిచేసి మెరుగైన ఫలితాలు సాధించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం నాడు గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్క్ షాప్, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతివ్వాలన్నారు. నాయుడుపేట గురుకుల పాఠశాలలో పరిశుభ్రత లేమి కారణంగా బ్యాక్టీరియా వల్ల ఫుడ్ పాయిజన్ అయ్యి విద్యార్థుల అనారోగ్యానికి గురయ్యారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కావడానికి వీలు లేదు. గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో ప్రతి నెల హెల్త్ చెకప్‌లు నిర్వహించాలి. ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లల్లా చూసుకోవాలన్నారు. విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి (తరువాయి 4లో...)

# శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలి

రాష్ట్ర డిజిపి సి.హెచ్. ద్వారక తిరుమలరావు

జిల్లా శాంతి భద్రతల స్థితిగతులపై డిజిపితో ఎస్పీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)

తిరుపతి శ్రీ సిటీ నుంచి విజయవాడకు వెళ్తూ మార్గమధ్యంలో ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయముకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ద్వారకా తిరుమలరావుని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన హంగులతో అన్ని సదుపాయాలతో నిర్మించిన పోలీస్ గెస్ట్ హౌస్‌ను డిజిపి పరిశీలించారు. ఈ సందర్భంగా డిజిపితో జిల్లా ఎస్పీ జిల్లాలోని భౌగోళిక స్థితిగతులు, శాంతి భద్రతలు, నేరాల నియంత్రణ, పోలీస్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమాలు, జిల్లాకు సంబంధించిన పలు అంశాల గురించి వివరించారు. అనంతరం డిజిపి మాట్లాడుతూ.. జిల్లాలో నేరాల నియంత్రణకు తీసుకోవలసిన పూర్తి చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అలాగే చెడునడత కలిగిన వారిలో మార్పు తెచ్చేందుకు విజయవంతంగా సత్ప్రవర్తన కార్యక్రమాన్ని కొనసాగించడంపై డిజిపి గారు (తరువాయి 4లో...)

# జర్నలిస్టులకు సహాయ, సహకారాలు అందిస్తాం

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)

జర్నలిస్టులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మీడియా కెమెరామెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావుకు అసోసియేషన్ అధ్యక్షులు వేల్పుల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఆయన రక్తదానం చేస్తున్న యువకులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు వల్ల తమ వృత్తిని కాపాడు కోవడంలో వారు పడుతున్న కృషి వెలకట్టలేనిదని అన్నారు. జర్నలిస్టు లందరికీ ఇళ్ల స్థలాలను అందించడంతోపాటు తన వంతు సహాయ, సహాయకారాలు ఎల్లవేళలా అందజేస్తారని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యెగయ్య యాదవ్, సూపర్ బజార్ మాజీ చైర్మన్ తాతా ప్రసాద్, ఎంసీపీ మాజీ అధ్యక్షులు ఇఫ్తీకర్ బాషా,ప్రధాన కార్యదర్శి అచ్చాకల రాజశేఖర్,కోశాధికారి (తరువాయి 4లో...)



# ఈవీఎంల వెరిఫికేషన్ చేపట్టిన కలెక్టర్ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్ట్ 19)

ఈవీఎంల చెకింగ్, వెరిఫికేషన్ ప్రక్రియకు సంబంధించిన నిబంధనల (ఎస్.ఓ.పి.)ను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ. తమీమ్ అన్సారియా సంబంధిత దరఖాస్తుదారుని ప్రతినిధులకు వివరించారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గానికి గత మే నెలలో జరిగిన ఎన్నికలలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన బాలినేని శ్రీనివాస్ రెడ్డి అభ్యర్థన మేరకు 12 పోలింగ్ కేంద్రాలలో వినియో గించిన ఈ.వి.ఎం.ల పనితీరు పరిశీలన ప్రక్రియను సోమవారం స్థానిక మామిడిపాలెంలోని ఈ.వి.ఎం. గోదాములో ఆమె ఆధ్వర్యంలో అధికారులు చేపట్టారు. బాలినేని శ్రీనివాసరెడ్డి తరపున లోకేశ్వరరెడ్డి, స్వామిరెడ్డి, ఓగిరాల వెంకట్రావు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ చెకింగ్ మరియు వెరిఫికేషన్ నిమిత్తం ఎన్నికల సంఘం జారీ చేసిన ఎస్.ఓ.పి.ని కలెక్టర్ ఈ సందర్భంగా వీరికి వివరించారు. అనంతరం అభ్యర్థి అభ్యంతరాలు వ్యక్తం చేసిన 12 ఈ.వి.ఎం. లను చెకింగ్ , వెరిఫికేషన్ కోసం గోదాములో నుంచి అధికారులు వెలుపలకు తీశారు. కాగా వీటికి మాక్ పోలింగ్ కాకుండా ఎన్నికల్లో వినియోగించిన వి.వి. ప్యాట్ స్లిప్పులను లెక్కించాలని, ప్రతినిధులు (తరువాయి 4లో...)

# వైసీపీ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన సాగునీటి ప్రాజెక్టులు





(షణ్ముఖ వెలుగు బ్యూరో, నెల్లూరు, ఆగస్టు 19)

ఒకప్పుడు దేశానికే అన్నపూర్ణగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉంది. అలాంటి రాష్ట్రం గత ప్రభుత్వ తప్పుడు విధానాలు, నిర్లక్ష్య ధోరణి కారణంగా వ్యవసాయం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంది. రాష్ట్రంలో కరవు అనేది ఉండకూడదు. రైతులకు సాగు ఖర్చులు తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుతాం. రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి యేటా రూ.20 వేల సాయం అందిస్తాం. సోమశిల ప్రాజెక్టును సద్వినియోగం చేసుకునేలా బాధ్యత తీసుకుని పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం. నేను ఇక్కడికి రాకపోతే అధికారులు తూతూమంత్రంగా చర్యలు తీసుకుంటారన్న ఉద్దేశ్యంతో వచ్చి పరిశీలించి ప్రాజెక్టు భద్రతకు చేపట్టాల్సిన చర్యలపై ఆదేశాలిచ్చాను అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టును ఆయన సోమవారం పరిశీలించారు. మ్యాప్ పాయింటింగ్ ద్వారా ప్రాజెక్టు పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

**సోమశిల ప్రాజెక్టుకు మరమ్మతులు చేయిస్తాం**

దెబ్బతిన్న సోమశిల గేట్లు రిపేరు చేయించి, ఆప్రాన్ నిర్మిస్తాం. స్లూయిస్ లో కూడా గోడ నిర్మిస్తాం. రూ.5.40 కోట్లతో గేట్లు మరమ్మతులు చేయిస్తాం. రాష్ట్రంలోని ప్రాజెక్టుల మరమ్మతులకు రూ.300 కోట్లు ఖర్చు అవుతుంది. ఒక్క సోమశిలకే రూ.140 కోట్లు అవసరం అవుతుంది. గేట్లు కూడా సరిగా పని చేయడం లేదు. ఆస్తిని నిర్మించడం ఎంత ముఖ్యమో దాన్ని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యం. ప్రాజెక్టు గేట్లకు గ్రీజు, మెయింటెనెన్స్, కాల్వల్లో పూడికలు చాలా ముఖ్యం. కానీ ఐదేళ్లుగా ప్రాజెక్టుల స్థితిగతులను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. సోమశిల ప్రాజెక్టు చారిత్రాత్మకమైంది. 38 టీఎంసీల సామర్థ్యం ఉన్న ప్రాజెక్టును ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక 78 టీఎంసీలకు పెంచారంటే అది ఎన్టీఆర్ దూరదృష్టి వల్లే. సోమశిల ద్వారా 5.84 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది. 2018 ప్రాజెక్టుకు నీళ్లు అనుకున్న స్థాయిలో రాకపోవడంతో పంటలు దెబ్బతింటాయని శ్రీశైలం నుండి 25 టీఎంసీలు తీసుకొచ్చి పంటలు కాపాడాం. రైతుల సమస్యలు అర్థం చేసుకునే పార్టీ టీడీపీ. కండలేరులో కూడా 68 టీఎంసీలు నిల్వచేసుకొని 3 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. ఈ రెండు ప్రాజెక్టుల్లో నీళ్లుంటే నెల్లూరు, కొంత తిరుపతి, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు నీళ్లివ్వొచ్చు. ఈ యేడాది ఎగువ ప్రాంతాల్లో వర్షాలు బాగా పడ్డాయి...మన రాష్ట్రంలో కూడా బాగా కురిశాయి. కృష్ణా నదిపై ఉన్న జలాశయాలన్నీ నీటితో కళ కళ లాడు తున్నాయి. పెన్నాకు కూడా వరద పెరిగితే కండలేరు, సోమశిల కూడా నిండుతాయి. భూమినే జలాశయంగా చేయగలిగితే నీటి సమస్యే ఉండదు. రైతులకు నీళ్లు సకాలంలో ఇస్తే బంగారం పండిస్తారు. మొత్తం రిజర్వాయర్లలో 983 టీఎంసీలు నిల్వ చేసుకోవచ్చు... రాష్ట్రంలో ఇప్పటివరకు 692 టీఎంసీలు నిల్వ చేసుకున్నాం. 20 ఏళ్ల తర్వాత మొదటిసారిగా ఏపీలో ఆగస్టు నెలలో రిజర్వాయర్లన్నీ కళకళలాడు తున్నాయి. వరుణ దేవుడు కూడా మనల్ని ఆశీర్వదిస్తున్నాడు. రేడియం క్రస్ట్ గేట్లు, స్లూయిస్ లు దెబ్బతిన్నాయి...కొన్ని గేట్లు తుప్పుపట్టి పోయాయి." అని సీఎం అన్నారు.

**సర్వేరాళ్లపై బొమ్మలకు, రిషికొండ ప్యాలెస్ కు పెట్టిన ఖర్చులో సగం పెట్టినా ప్రాజెక్టులు పూర్తయ్యేవి**

'రైతాంగం మొత్తానికి నీళ్లు ఇచ్చే మార్గం చూస్తున్నా. పట్టిసీమను కూడా నాడు వ్యతిరేకించారు...అయినా నిర్మించి 100 టీఎంసీలు శ్రీశైలంలో నిల్వ చేశాం. నాగార్జున సాగర్ కుడి కాల్వకు గోదావరి నీళ్లు తెస్తే 160 టీఎంసీలు పొదుపు చేసుకోవచ్చు. వాటితో రాయలసీమలోని రిజర్వాయర్లన్నీ నింపుకోవచ్చు. నాగార్జున సాగర్ వద్ద నల్లమల అడవుల గుండా టన్నెల్ నిర్మించి బనకచర్లకు నీళ్లు తీసుకెళ్తే వేల టీఎంసీల నీళు గోదావరి నుండి సీమకు తెచ్చుకోవచ్చు. డబ్బులివ్వకపోతే కాంట్రాక్టర్ పనిచేస్తారా? ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు కూడా పెట్టలేని ప్రభుత్వం ఐదేళ్లు పాలించింది. ప్రాధాన్యతలు తెలిసిన ప్రభుత్వమిది. పాత రోజులు మరచిపోవాలని అందరికీ చెబుతున్నా. బాధ్యతగా పనిచేయాలి.. సకాలంలో పనులు పూర్తి చేయాలి. గత ప్రభుత్వంలో సర్వే రాళ్ల పై బొమ్మలకు రూ.700 కోట్లు ఖర్చుపెట్టారు. పేపర్లకు ప్రకటనల కోసం రూ.403 కోట్లు ఖర్చుపెట్టారు. రిషికొండ కొట్టేసి రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టించుకున్నారు. ఈ డబ్బుల్లో రూ.200 కోట్లు ఖర్చుపెట్టినా ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేవి. తుంగభద్రలో గేటు కొట్టుకుపోతే వెంటనే ఇంజనీర్ ను పంపాం. కర్ణాటకకు మన మంత్రులు వెళ్లి మాట్లాడారు. మన వద్ద ఉన్న ఇంజినీర్ కన్నయ్యనాయుడును పంపాం. మూడు, నాలుగు రోజుల్లోనే గేటు పెట్టి నీటిని నిల్వచేయగలిగాం. వారికి అభినందనలు తెలుపుతున్నా అని అన్నారు.

**తప్పు చేసిన వారు ఎక్కడ దాక్కున్నా వదలను**

'నేను సీఎంగా బాధ్యతలు చేపట్టగానే 5 హామీల అమలుపై సంతకాలు పెట్టాను. చదువుకున్న యువతకు ఉద్యోగాలివ్వాలనే ఉద్దేశ్యంతో మెగా డీఎస్సీలో భాగంగా 16,347 ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకున్నాం. రెండో సంతకం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు పై చేశాం. మీ భూములకు కూడా టెండర్ పెట్టడానికి గత పాలకులు ఈ చట్టాన్ని తెచ్చారు. మదనపల్లిలో ఫైళ్లు తగలబెట్టారు. షార్ట్ షర్క్యూట్ అని ప్రచారం చేశారు. ఇది షార్ట్ సర్క్యూటా...లేక వివేకానందరెడ్డిలాగా గొడ్డలిపోటా అన్న అనుమానం వచ్చింది. కరుడుగట్టిన నేరస్తులు రాజకీయ ముసుగులో తప్పులు చేసి మాట్లాడుతున్నారు. గుడ్డ కాల్చి ముఖాన వేసి తుడుచుకోమని చెప్తున్నారు. వివేకాను చంపి నారాసుర రక్త చరిత్ర అని మళ్లీ నాపైనే కథనాలు రాశారు. అందుకే మదనపల్లిలో ఫైల్స్ దగ్ధంపై డీజీపీ, ఇంటెలిజెన్స్ అధికారులను పంపి అక్కడికి విచారణకు ఆదేశించాను. అసైన్డ్ భూములను 22ఏ నుండి ఫ్రీహోల్డ్ చేసి భూములు దోచేశారు. ఇళ్లలో కూర్చుని నచ్చినట్లు ఫైళ్లు రాశారు. నిన్న పోలవరం ఫైల్స్, అంతకముందు పొల్యూషన్ బోర్డు ఫైల్స్ కాల్చేశారు. ఫైల్స్ తగలబెట్టి మళ్లీ ఏమీ తెలియనట్లుగా ఎదురు మాట్లాడుతున్నారు. మా ప్రభుత్వంలో రాజకీయ కక్షలు ఉండవు...కానీ తప్పులు చేసిన వారు ఎక్కడ దాక్కున్నా వదలము.

**ఇసుక ర్యాంపులు పరిశీలిస్తా**

ఇసుకను ఫ్రీగా ఇవ్వాలని చెప్పిన మాట ప్రకారం అమలు చేశాం. నాకు ఎన్ని సవాళ్లు వచ్చినా ఎదుర్కొంటా. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలను కోరుతున్నా...మనకు మంచి పేరు రావాలంటే కలిసి పని చేయాలి. ఉచిత ఇసుక చివరి లబ్ధిదారు వరకు చేరాలి. సీనరేజ్, రవాణా, తవ్వకం ఖర్చు తప్ప ఇసుకకు ఒక్కరూపాయి కూడా చెల్లించాల్సిన పనిలేదు. అప్పుడప్పుడు ఇసుక ర్యాంపులను నేను కూడా సందర్శిస్తా. పేదలకు రూ.5లకే అన్నక్యాంటీన్ ద్వారా అన్నం పెడుతుంటే సహించలేకపోతున్నారు. ఇటీవల 100 క్యాంటీన్లు ప్రారంభించాం...త్వరలో అన్నింటినీ ప్రారంభిస్తాం. మద్యంలో కూడా సొంత బ్రాండ్లతో గత పాలకులు ప్రజల ప్రాణాలు తీశారు. మద్యం దోపిడీపైనా విచారణ చేయిస్తున్నాం. 7 ప్రధానాంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేసి వాస్తవాలను ప్రజలకు వివరించాం అని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాలో అనాథాశ్రమంలో కలుషిత ఆహారం తినడంతో ముగ్గురు విద్యార్థులు చనిపోయారు. మంచి కార్యక్రమం చేసేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలి. తప్పులు చేయడానికి అవకాశం ఉండకూడదు. ఆ ఆశ్రమాన్ని మూసేసి పిల్లలను ప్రభుత్వమే చదివించేలా చర్యలు తీసుకుంటుంది. నిర్వాహకులను విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు, సంరక్షులకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తాం. ఆస్పత్రిలో చికిత్స పొంది కోలుకొనేవరకు ప్రభుత్వమే ఖర్చు భరిస్తుంది. తప్పు చేసిన వారు ఎంతగొప్పవారైనా శిక్షిస్తేనే అందరిలో భయం ఉంటుంది.' అని సీఎం అన్నారు.

## గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి






వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలి. అధి కారులు తరచుగా తనిఖీలు నిర్వహిం చాలి. రిమోట్ ఏరియాల్లోని గురుకుల పాఠశాలల్లో కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ పద్ధతిలో సిబ్బందిని నియమిస్తాం. జిల్లా కేంద్రాల్లో ఎస్సీ విద్యార్థులకు మూడు నెలల పాటు ఉచితంగా డీఎస్సీ శిక్షణ అందిస్తాం. అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యతో పాటు గత టిడిపి ప్రభుత్వ హయాంలో అమలైన ఎస్సి సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. ఏ సౌకర్యాలు లేని రోజుల్లోనే కష్టపడి చదివి అంబేద్కర్ జగజ్జీవన్ రామ్ మహనీయులయ్యారు. ప్రతి హాస్టల్లో అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ ఫొటోలు ఉండాలి. వారి స్ఫూర్తిని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయాలన్నారు. ఉద్యోగులు కష్టపడి పనిచేసి మెరుగైన ఫలితాలు తీసుకురావాలి. అవసరమైనచోట సచివాలయ ఉద్యోగుల సహకారం తీసుకోండి. ఉద్యోగులకు ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఎస్సీల్లో తలసరి ఆదాయం పెంచేలా అధికారులు ప్రణాళికల రూపొందించాలని అన్నారు. వచ్చే నెల మొదటి వారం నుంచి అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, మోడల్ విలేజెస్ పరిశీలిస్తానని మంత్రి అన్నారు. అనంతరం వంద రోజుల యాక్షన్ ప్లాన్ని మంత్రికి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలోని 1051 హాస్టల్స్ లో 86 వేల సీట్లలో 32 వేల సీట్లు ఖాళీలు ఉన్నాయని వాటిని సెప్టెంబర్ లోగా భర్తీ చేస్తామన్నారు. గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో రూ.143 కోట్లతో మైనర్, మేజర్ రిపేర్లు చేయాల్సి ఉందన్నారు. ప్రతి వసతి గృహంలో 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, ఎన్టీఆర్ విద్యోన్నతి, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, కార్పొరేట్ కాలేజెస్, స్కీం, బుక్ బ్యాంకు టీం వంటి పథకాలన్నీ పునరుద్ధరిస్తామన్నారు. గత ఐదేళ్లలో హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు కూడా అందించలేదని, వాటిని తిరిగి విద్యార్థులకే అందిస్తామన్నారు. రూ.190 కోట్లతో గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో డార్మెటరీలు కిచెన్లు పునర్నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. కొన్నిచోట్ల నాన్ టీచింగ్ స్టాఫ్ని భర్తీ చేయాల్సి ఉందన్నారు. నరేగా నిధులతో గురుకులాల్లో కాంపౌండ్ వాల్స్, మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ టి. కన్న బాబు, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్, అన్ని జిల్లాల సాంఘిక సంక్షేమ అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలి

ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ ని , పోలీసు అధికారులను అభినందించారు. జిల్లాలో సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రకాశం పోలీస్ సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం, అలాగే కళాశాలలను ఆయా పోలీస్ స్టేషన్లకు సంబంధించిన అధికారులు సందర్శించి విద్యార్థులలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించడం, జిల్లాలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నందుకు జిల్లా పోలీసులను ప్రశంసించారు. జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షించటంలో ప్రతి పోలీస్ అధికారి కృషి చేయాలని, ప్రజలకు పోలీసు సేవలను అందించడంలో పారదర్శకతతో పనిచేస్తూ, ప్రతి ఒక్కరూ జవాబుదారీ తనంతో వారి వారి విధులను నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలోని సిబ్బంది అందరూ క్రమశిక్షణతో మెలుగుతూ, పోలీస్ శాఖ గౌరవం పెంపొందించేలా సరైన నడవడికతో ఉత్తమ సేవలను అందించాలని డిజిపి ఎస్పీకి సూచించారు. ప్రకాశం జిల్లా ఎస్పీగా దామోదర్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే జిల్లాలో పట్టు సాధించడంపై, అలాగే పోక్సో యాక్ట్ కేసులకు సంబంధించి జిల్లా ఎస్పీ సత్వరమే చర్యలు తీసుకోవడంపై జిల్లా ఎస్పీని, పోలీస్ సిబ్బందిని డిజిపి అభినందించారు. జిల్లా ఎస్పీ వెంట ఏ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఏ ఆర్ ఎఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ భీమా నాయక్, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణా రెడ్డి, సీతారామిరెడ్డి, ఆర్ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

## జర్నలిస్టులకు సహాయ, సహకారాలు అందిస్తాం



ప్రతాప్ రెడ్డి, ఏపీ ఈ జె యు రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి,హరి, లక్ష్మణ్, అజయ్, కిరణ్, వేస్పా,ఉబ్బా అశోక్, బాబీ,మారుతీ,బాబు, 21 డివిజన్ నాయకులు బాబురావు, బండారు మదన్ , గోగినేని రామారావు,ఆచారి తో పాటు పలువురు జర్నలిస్టులు, క్విస్ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ను మీడియా కెమెరామన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

## ఈవీఎంల వెరిఫికేషన్ చేపట్టిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టర్ని అడిగారు. ఎన్నికల సంఘం ఎస్.ఓ.పి. మేరకు అభ్యంతరాలు వ్యక్తపరచిన ఈ.వి.ఎం.లకు మాత్రమే మాక్ పోలింగ్ తాము నిర్వహించగలమని కలెక్టర్ ఈ సందర్భంగా వారికి స్పష్టం చేశారు. దీనిపై అభ్యర్థి తరపు ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఈ చెకింగ్ మరియు వెరిఫికేషన్ ప్రక్రియను బహిష్కరిస్తున్నట్లు తెలియజేశారని కలెక్టర్ చెప్పారు. ఇదే విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకు వెళ్నామని, కమిషన్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఆమె ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బెల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ చీఫ్ శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఝాన్సీ లక్ష్మి, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముండ్లమూరు మండల స్టేషన్ ఎస్ఐగా వై నాగరాజు



(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్ఛార్జి, ఆగస్టు 19)

మండల స్టేషన్ ఎస్ఐగా వై నాగరాజు నియమితులయ్యారు. ప్రస్తుతం ఒంగోలు డీటీసీలో పని చేస్తున్న ఆయన రెండు రోజులలో స్టేషన్ యస్. ఐ గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2012 బ్యాచ్ కి చెందిన యస్.ఐ వై. నాగరాజు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ లలో పని చేశారు. వీధి నిర్వహణలో సమర్థంగా విధులు నిర్వహించే యస్.ఐగా మంచి పేరు సంపాదించుకున్నారు.

## సబ్ స్టేషన్‌ను మంజూరు చేయించింది నేనే

ప్రజలే మా బలం, ప్రజలే మా బలహీనత
వారికోసమే ఉంటాం.. వారికోసమే పనిచేస్తాం







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 19)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 24వ డివిజన్, కల్లూరుపల్లిలో సుమారు 4 కోట్ల రూపాయల నిధులతో విద్యుత్ సబ్ స్టేషన్ ను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ అరవ శాంతి, డివిజన్ ఇంఛార్జి ఆరవ శ్రీనివాసులు ప్రారంభించారు. వేల కోట్ల కోటీశ్వరుడికి నేను పోటీ చేస్తే నెల్లూరు రూరల్ ప్రజలకు నాకు ఎన్నడూ లేని విధంగా 36 వేల భారీ మెజార్టీ అందించారు. ప్రజలే మా బలం. ప్రజలే మా బలహీనత. వారికోసమే ఉంటాం. వారికోసమే పనిచేస్తాం.అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కుల్లూరు రాఘవేంద్ర రావు, హృదయ్ కుమార్, ఆవుల వెంకటేశ్వర్లు, చెవిరెడ్డి అశోక్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సలీం, ఉడతా సుధాకర్, చెందులూరు సుధాకర్, విజయ సేనా రెడ్డి, శ్రీకొలను శ్రీనివాసులు రెడ్డి, కోటేశ్వర రావు, ఉయ్యాల జగన్, శేషా రెడ్డి, సుధాకర్, భాస్కర్, ప్రసాద్, ఆవుల సుబ్రహ్మణ్యం, అంగిరేకుల రాజా, చింతగుంట వెంకట శేషయ్య, శూల, వడ్లమూడి సుమన్, పసల సురేష్, నాగార్జున, రవి, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ సార్.. మీరే.. మారక్ష..!!

మంత్రి నారాయణకు
రాఖీలు కట్టిన పొదుపు మహిళలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 19)

రాఖీ పౌర్ణమి సందర్భంగా నెల్లూరు నగరంలోని పొదుపు మహిళలు మంత్రి నారాయణకు క్యాంపు కార్యాలయంలో రాఖీలు కట్టారు. పెద్ద ఎత్తున పొందుపు మహిళలు అక్కడకు చేరుకుని నారాయణ సార్ మీరే మాకు రక్ష అంటూ వారు మంత్రికి రాఖీలు కట్టారు. నారాయణ సైతం సంతోషంగా రాఖీలు కట్టించుకుని ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు అనంతరం వారిని ఆశీర్వదించారు.

## కల్లూరు సర్పంచ్ సహకారంతో దగ్గరుండి బోర్ రిపేర్ చేపించుకున్న కల్లూరు యూత్



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, ఆగస్టు 19)
తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం కల్లూరు పంచాయతీ కల్లూరు కండ్రిగ గ్రామంలో రిపేర్ లో ఉన్న బోరును పంచాయతీ సర్పంచ్ పురుషోత్తం సహకారంతో కల్లూరు కండ్రిగ యూత్



దగ్గరుండి బోర్ రిపేర్ చేపించారు. ఎన్నో రోజులుగా చెడిపోయిన బోరును దగ్గరుండి మరి రిపేరు చేపించిన కల్లూరు కండ్రిగ యూత్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచా, ఆగస్టు 19)
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ రాఖీ పౌర్ణమి సందర్భంగా ముగ్గురు అన్నలకు నెలవల రాజేష్,786 రఫీ, ఉయ్యాల ప్రవీణ్ లకు రక్షాబంధన్ రాఖి కట్టి అన్నల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ చెరగని చిరునవ్వుతో నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యేగా గెలిచిన మూడు నెలలకే అనేక ప్రజాసమస్యలు పరిష్కరించి నియోజకవర్గ ప్రజలు మన్ననలు పొందుతున్న మా చెల్లెలు విజయశ్రీకి ఒక అన్నగా ఎప్పుడూ తోడుంటాను అని రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ప్రతి అక్క, చెల్లమ్మలు అందరికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్పీ దామోదర్‌ను కలిసిన రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవీ రెడ్డి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)
ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్‌ను బిజెపి రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవీ రెడ్డి సోమవారం కలిసారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ సమస్యల గురించి చర్చించారు. ప్రధానంగా మార్కాపురంలో పరిస్థితులు, ట్రాఫిక్ సమస్యలు ఎస్పీకి వివరించారు. కలిసిన వారిలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అడిదం అనిల్, జిల్లా అధికార ప్రతినిధి వద్దిపాటి వెంకటేష్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మల్లెల గోమ్స్, కనిగిరి రూరల్ మండల అధ్యక్షులు గుమ్మా సుబ్బారావు, కనిగిరి అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తోకల వారి పెళ్లి వేడుకలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, ఆగస్టు 19)
వెలిగండ్ల మండలం ఇమ్మడిచెరువు గ్రామ సర్పంచ్ తోకల బాలయ్య మనవడు గంగరాజు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటక తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, మేకల నాగూరు యాదవ్, కాకర్ల వెంకటేశ్వర్లు, కటికల వెంకటరత్నం, సర్పంచ్‌లు స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, తాతపూడి సురేష్, జేమ్స్, గొబ్బేళ్ల శ్రీను, నాని, గంజి, రవీంద్రరెడ్డి, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భూ బాధితులకు న్యాయం చేయాలి

### డాటెడ్ ల్యాండ్స్ పై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలి
### సిట్ విచారణను వేగవంతం చేయాలి
### జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేసిన సిపిఐ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)
గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కుంభకోణాలు, అక్రమ భూ కబ్జాలు, నకిలీ స్టాంపులు, అన్యాక్రాంతమైన ఆస్తులపై సిట్ విచారణను వేగవంతం చేసి బాధితులకు సత్వారమే న్యాయం చేయాలని సిపిఐ డిమాండ్ చేసింది. ఒంగోలులోని కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా అధికారులకు సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఒంగోలు, కనిగిరి, మార్కాపురం నియోజకవర్గాలలో గతంలో అనేక భూ కుంభకోణాలు, అక్రమ భూ కబ్జాలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, నకిలీ స్టాంపులు తయారు చేసి ఆస్తుల అక్రమ స్వాధీనాలు భారీగా జరిగాయన్నారు. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం సిట్‌ను వేసి ఒంగోలులో కొంతమేర విచారణ జరిపారన్నారు. కొందరిని గుర్తించి కేసులు పెట్టి అరెస్టు చేశారన్నారు. కానీ ఇంకా చాలా విచారణ జరగవలసి ఉందన్నారు. మార్కాపురం, కనిగిరిలో సిట్ విచారణ నామమాత్రంగా కూడా జరగలేదన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ సర్వేలో అనేక అవకతవకలు జరిగాయన్నారు. భూమి హక్కు దారులకు కాకుండా ఇతరుల పేర్లపై భూముల రికార్డులలో నమోదు చేశారన్నారు. ఈపాటికే ప్రభుత్వం జిల్లాలోని 18 మండలాల్లో భూ అక్రమాలు జరిగాయని ప్రభుత్వం గుర్తించింది అన్నారు. 22 ఏలో అనేక అక్రమాలు, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు జరిగాయి అన్నారు. వీటన్నిటి పైన అసైన్మెంట్ భూములు రిజిస్ట్రేషన్ విషయంలో అర్హత లేనటువంటి వాటిని కూడా చేర్చి అనేక అక్రమ రిజిస్ట్రేషన్ జరిగాయి అన్నారు. వీటన్నిటి పైన సమగ్ర విచారణ జరిపించి,సిట్ విచారణ వేగవంతం చేయించి, భూములు కోల్పోయిన భూ బాధితులకు వారి భూమిని స్వాధీనం చేసి న్యాయం చేయాలని, 22 ఏ లోను అసైన్మెంట్ భూములు విషయంలో జరిగిన అవకతవకలను సరి చేయాలని, సెప్టెంబర్ ఒకటవ తేదీన నుండి జరగనున్న భూ సదస్సులలో వీటిపై సమగ్ర విచారణ జరిపి జరిగిన అవకతవకాలను సరిచేయాలని, బాధితులకు న్యాయం చేయాలని, భూమిలేని పేదలకు ఇచ్చిన అసైన్మెంట్ భూములు అసైన్డ్ చేయాలని, జీరో అకౌంట్‌లో పెట్టిన భూములను సవరించి అనుభవ దారుల పేర్లతో అసైన్డ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, పీవీఆర్ చౌదరి, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే వీరారెడ్డి, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ఎంఏ సలార్, బి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## కరిగిపోయే కాలంలో మిగిలిపోయే జ్ఞాపకమే ఫోటో దొంతి శ్రీధర్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 19)
రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొడక్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్) సంయుక్త ఆధ్వర్యంలో "ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం" సందర్భంగా సోమవారం, డైకస్ రోడ్డు సెంటర్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం నందు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫోటోగ్రఫీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొంతి శ్రీధర్ మాట్లాడుతూ ప్రపంచానికి ఫోటో, కెమెరా యొక్క గొప్పతనాన్ని తెలియజేసి, కెమెరాను ప్రపంచానికి అందజేసిన లూయిస్ డాగురె కి ధన్యవాదాలు తెలిపారు.కొన్ని వేల మాటలలో చెప్పలేని భావాలు ఒక్క ఫోటో చెబుతుందని ఆయన అన్నారు. దీనిని బట్టి ఫోటో యొక్క గొప్పతనం మనం తెలుసుకోవచ్చునని తెలియజేశారు. కరిగిపోయే కాలంలో ఎప్పటికీ మిగిలిపోయే జ్ఞాపకమే ఫోటో అని, కావున ఫోటోగ్రాఫర్లందరూ ప్రపంచవ్యాప్తంగా ఈ రోజును ఘనంగా జరుపుకుంటారని, ఈ వృత్తిపై ఆధారపడి బతుకుతున్న కొన్ని లక్షల కుటుంబాలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఫోటోగ్రఫీ అనేది ఒక కళారూపం, అది క్షణాలను స్మృతులుగా మార్చే అద్భుతమైన సాధనం. ప్రతి సంవత్సరం ఆగస్టు 19న ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజు ఫోటోగ్రఫీ మహత్తును, దాని శక్తిని గుర్తుచేసుకుంటాం. ఫోటోలు మన జీవితంలోని క్షణాలను సమర్థవంతంగా నిలుపుకుంటాయి, మన సంతోషాలను, బాధలను, విజయాలను రికార్డు చేస్తాయి. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ల నుంచి సామాన్య వ్యక్తుల వరకు,



ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక ప్రత్యేక దృష్టికోణం కలిగి ఉంటారు. టెక్నాలజీ అభివృద్ధితో ఫోటోగ్రఫీ అందరికీ అందుబాటులోకి వచ్చింది. ఫోటోగ్రఫీ ద్వారా మనం ప్రపంచాన్ని కొత్త దృష్టితో చూడవచ్చున్నారు. ఈ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మనం ఫోటోగ్రాఫర్ల సృజనాత్మకతను గౌరవిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పీ.హెచ్.పీ అసోసియేషన్ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, ఉపాధ్యక్షులు షేక్ సత్తార్, ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, పొదలకూరు శ్రీలక్ష్మి స్టూడియో కే.శేఖర్, నవ్యాంధ్ర రచయితల సంఘం కోశాధికారి రాఘవేంద్ర శేఖర్, రూడ్స్ సభ్యులు నారాయణ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమానుబంధాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి ఎమ్మెల్యే ముత్తుముల





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 19)
సమాజంలో సోదర, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయ అనుబంధాలకు చిహ్నమే రాఖీ పౌర్ణమి అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. గిద్దలూరు ఎమ్మెల్యే కార్యాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి పట్టణంలోని మెప్మా సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి వారికీ రాఖీలు కట్టి, స్వీట్లు తినినిపించారు. రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా, పద్మ, మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.
ఎమ్మెల్యే ముత్తుములకు రాఖీ కట్టిన తెలుగు మహిళలు రాఖీ పౌర్ణమి సందర్బంగా గిద్దలూరు పట్టణ తెలుగు మహిళలు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు. రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు మహిళలు బొంతా లక్ష్మిదేవి, షేక్ ఫాతిమా, చిటికెన లలితా, వెలుతుర్ల మల్లీశ్వరమ్మ, నంద్యాల లక్ష్మి, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించాలి

### జెసి ఆర్ గోపాలకృష్ణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)
స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం" కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 197 అర్జీలు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ దరఖాస్తులను నాణ్యతతోపాటు నిర్దేశించిన సమయంలో పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత శాఖల ప్రధాన అధికారులు ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి తప్పనిసరిగా ఎండార్స్మెంట్ ఇవ్వాలని తెలిపారు. ప్రజలను తరచూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సరికాదని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో పరిష్కరించలేని అర్జీలను మాత్రమే జిల్లా స్థాయికి పంపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటి చొరవ క్యాన్సర్ పేషంట్ వైద్యానికి రూ.15 లక్షలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఆగస్టు 19)
బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న రామాంజనేయులు అనే వ్యక్తికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 15 లక్షల రూపాయిలు అందించారు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్. అద్దంకి నియోజకవర్గంలోని బొమ్మనంపాడుకు చెందిన రామాంజనేయులు ఈ ఏడాది జనవరిలో క్యాన్సర్ బారిన పడ్డారు. సుమారు ఆరు నెలలు పాటు నిర్విరామంగా చికిత్స జరిగింది. అయితే అనంతరం వైద్య ఖర్చులకు సరిపడా డబ్బులు లేకపోవడంతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ను ఆశ్రయించారు. సీఎంఆర్ఎఫ్ నుంచి వైద్య ఖర్చులకు సాయం అందించాలని కోరారు. రామాంజనేయులు ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సీఎంఆర్ఎఫ్‌కు అప్లై చేయాలని సూచించారు. ప్రభుత్వం నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద రూ. 15 లక్షలను సోమవారం 19-08-2024 న సంబంధీకులకు సచివాలయంలోని తన ఛాంబర్‌లో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అండగా ఉంటుందని తెలిపారు. తమ ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి పెద్ద పీట వేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వీలైనంత ఎక్కువ మొత్తాన్ని వైద్య సేవలకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద సేవలు పొందే వారికి ప్రభుత్వం రూ.25 లక్షల వరకూ చెల్లిస్తుందని మంత్రి వివరించారు. ఒక కుటుంబం ఏడాదిలో రూ.25 లక్షల వరకూ ఉచితంగా వైద్యాన్ని పొందవచ్చని పేర్కొన్నారు.

# జడ బాల నాగేంద్రం సేవలు అభినందనీయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)
ఎన్డీఏ కూటమి భాగస్వాములైన బిజెపి ప్రకాశం జిల్లా నాయకులు బొద్దులూరు ఆంజనేయులు జిల్లా అధికార ప్రతినిధి ఈరోజు డొక్కా సీతమ్మ సర్కిల్ నందు డొక్కా సీతమ్మ ఉచిత అన్నదాన కేంద్రంలో పాల్గొని పేదలకు వారి సహస్తాలతో అన్నదానం చేసి రుచికరమైన భోజనాలు చూసి చూసి వారు ఎంతో సంతోషపడి పేదలందరితో మాట్లాడి విందు భోజనం లాగా పెడుతున్నా జడ బాల నాగేంద్రాన్ని అభినందనీయమన్నారు. అలాగే జడ కాలేజీ రోజుల్లో నుంచి వారి కుటుంబం పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆపదలో ఎవరన్నా మేమున్నానంటూ ముందుకు వచ్చే మనస్తత్వం కలిగిన వారి కుటుంబ నేపథ్యం ఈ రోజున పవన్ కళ్యాణ్ ఆశయాల కొరకు పాటుపడుతున్న జడ బాల నాగేంద్రం డొక్కా సీతమ్మ అన్నదాన నిర్వహణ ఈ రోజున 33 రోజున జరుగుతుందన్నారు. నన్ను ముఖ్య అతిథిగా పిలిచే వారి ఆహ్వానం మేరకు వచ్చి నేను చాలా సంతోషపడ్డానన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకి పార్టీలకతీతంగా అందరూ కూడా జడక్ సహకరించాలని కోరుతున్నట్లు తెలిపారు. నేను కూడా మా కుటుంబ సభ్యుల పుట్టినరోజు పెళ్లిరోజు సందర్భంగా ఈ డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రంలోని పేదల



మధ్య చేసుకుంటానని మీ పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాన్నారు. బొద్దులూరి ఆంజనేయులు లాగా అందరూ కూడా ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని భగవంతుడు అందరికీ సేవా కార్యక్రమాలు చేయడానికి అవకాశం కలిపించలని మనసా వాచా కోరుకుంటున్నట్లు జడా బాలనాగేంద్రబాబు యాదవ్ తెలిపారు.



# వైద్యుల రక్షణ, డిమాండ్లను పరిష్కరించాలి




**ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్‌తో కేంద్రం ప్రభుత్వం చర్చలు జరపాలి**
**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ డిమాండ్**
**అత్యాచార, హత్యా బాధితురాలకి న్యాయం జరగాలి**
**నిందితులను కఠినంగా శిక్షించాలి**
**భవిష్యత్తులో ఇటువంటి జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలి**
**ఐద్వా జిల్లా కార్యదర్శి కె.రమాదేవి డిమాండ్**
**అత్యాచార ఘటనలపై కదం తొక్కిన విద్యార్థినీలు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)**

కలకత్తా మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనపై దేశవ్యాప్తంగా ఒక వైపు ఆందోళన జరుగుతుంటే మరోవైపు వివిధ రాష్ట్రాల్లో ఈ తరహా ఘటనలు జరగటం ఆందోళన కలిగిస్తుందని, ఈ ఘటనలపై ఎస్ఎఫ్ఐ ఐద్వా, డీవైఎఫ్ఐ ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా సోమవారం నాడు ఒంగోలు చర్చి సెంటర్ వద్ద పెద్ద ఎత్తున విద్యార్థినులతో మానవహారం నిర్వహించారు. అనంతరం రిమ్స్ కాలేజి వద్ద సమ్మె చేస్తున్న రిమ్స్ విద్యార్థుల వద్దకు ర్యాలీగా వెళ్లి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మహిళలు, విద్యార్థినులపై జరుగుతున్న అత్యాచారాలు సంఖ్య పెరుగుతూ వుంది. వాటిని కట్టడి చేయాల్సిన స్థానిక ప్రభుత్వాలు సైతం సామాన్యుల మాదిరి నిరసన వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వైఖరి దీనికి అద్దం పడుతుంది. మెడికల్ విద్యార్థులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ ఘటనకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయాలన్నారు. సిబిఐ ఆధ్వర్యంలో త్వరితగతిన నేర పరిశోధన పూర్తి చేయాలన్నారు. నేరానికి పాల్పడిన వారిపై కఠిన శిక్షలు పడేలా చూడాలన్నారు. ఆసుపత్రులలో డ్యూటీలో ఉన్న వైద్యులకు, వైద్య సిబ్బందికి తగిన రక్షణ కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక రక్షణ చట్టాలు కేంద్ర స్థాయిలో తీసుకురావాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వైద్య సిబ్బంది రక్షణ చట్టాన్ని సవరించి




కఠిన తరం చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం వైద్య విద్యార్థులు చేస్తున్న పోరాటానికి కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పి పరిష్కారం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ వయసుతో నిమిత్తం లేకుండా పసిపాపల నుంచి ముసలి వాళ్ళ వరకు అత్యాచార బాధితులు ఉన్నారు. ఇవి దేశం సిగ్గుతో తలదించుకోవాల్సిన ఘటనలు అన్నారు. ఈ ఘటనలకు కారణం అవుతున్న విష సంస్కృతి కి అడ్డుకట్ట వేయాలని, విచ్చలవిడిగా అమ్ముతున్న మద్యాన్ని నిషేధించాలన్నారు.



అశ్లీల చిత్రాలు, వెబ్ సైట్లను నిషేధించాలని, మహిళలను తక్కువగా చూసే ప్రకటనలు,యాడ్స్‌పై పర్యవేక్షణ ఉండాలన్నారు. నిందితులను వెంటనే శిక్షించే విధంగా చట్టాలు ఉండాలన్నారు. రాష్ట్రంలో కూడా ఈ ఘటనల సంఖ్య పెరుగుతుందన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి అని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి గంటనపల్లి శ్రీనివాసులు, సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర కార్యదర్శి బండి వీరాస్వామి మాట్లాడి మద్దతు తెలిపారు.

## 40 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ









**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 19)**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని మరిపూడి, కొనకమెట్ల మండలాల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఓల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం పొదిలిలోని శ్రీపతి నగర్ కాలనీలో 40 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేశారు. శ్రీపతి నగర్ వాసులు ఆనందం వ్యక్తం చేసి ఇలాంటి సేవా కార్యక్రమాలను చేసి మాలాంటి నిరుపేదలను ఆదుకోవాలని యూనియన్ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ రావూరి శ్రీకాంత్, ట్రెజరర్ అశోక్, జి. శ్రీనివాసులు, సిహెచ్. శ్రీనివాసులు, కృష్ణ, వి. శ్రీనివాసులు, శ్రీధర్, ప్రవీణు, దేవా, వెంకటేశ్వర్లు, వెంకట్రావు,రాజు,సురేంద్ర, అభి, శీనన్న, తదితరులు పాల్గొన్నారు. అనంతరం యూనియన్ సీనియర్ ఫోటోగ్రాఫర్ సిహెచ్. శ్రీనివాసులుని దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.

# శ్రీగిరి నిలయానికి పవిత్రాల సమర్పణం







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠపాలిత శ్రీగిరి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం టీటీడీ ఆగమ శాస్త్ర పండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం మరియు శ్రీగిరి ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో కుంభారాధన, నిత్య హెూమం, శ్రీవారికి విశేష స్నపన తిరుమంజనం, పవిత్రాల సమర్పణ, సాయంత్రం పంచసూక్త హెూమం, పారమాత్మిక హెూమం, అష్టాశీతి హెూమంతో పాటు శ్రీవారి ఏకాంత సేవ కార్యక్రమాలను శ్రద్ధా భక్తులతో వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం శోభాయమానంగా జరిగాయి. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్యనిర్వహణ ధర్మకర్త సీవీ రామకృష్ణారావు,, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మి కుమారి కార్యక్రమాలను పర్యవేక్షించారు. భక్తులకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. మంగళవారం ఉదయం శ్రీవారికి సహస్ర నామార్చన, 8 గంటల నుంచి విష్వక్సేన ఆరాధన, కుంభారాధన, సుదర్శనా రాధన, సర్వ దైవత్య హెూమం, సహస్రశీతి మంత్ర హెూమంతోపాటు 10 గంటలకు శ్రీవారికి విశేష స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటల నుండి కుంభ నివేదనం, సర్వ దైవత్య హెూమం, ప్రాయశ్చిత్త హెూమం, ఉక్త హెూమం , పూర్ణాహుతి , రక్షాబంధన విసర్జన ,ఆచార్య శేష వస్త్ర బహుమానం, బ్రహ్మ ఘోష, యజమాన ఆశీర్వచనం కార్యక్రమాలతో మూడు రోజుల పవిత్రోత్సవాలు ముగుస్తాయి. పవిత్రోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి ఆలయ నిర్వాహకులు కోరారు.

# రాజర్షి భగీరథ మహర్షి విగ్రహావిష్కరణ

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 19)**

శ్రీ సగర ఉప్పర భగీరథ వంశస్థుల సేవా సంఘం-మార్కాపురం వారి ఆధ్వర్యంలో స్థానిక కరెంట్ ఆఫీసు దగ్గర మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాద్ రాజర్షి భగీరథ మహర్షి విగ్రహావిష్కరణ చేశారు. సంఘం గౌరవాధ్యక్షులు సతికెల రామకృష్ణ, అధ్యక్షులు కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మేడిగ వీరాంజనేయులు, కోశాధికారి మట్టం వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం శాస్త్రోక్తంగా వేదపండితుల మంత్రోచ్ఛారణ తో అద్యంతం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన మహెూత్సవాలు, చెన్నకేశవస్వామి తిరునాళ్ళ సందర్భాల్లో ప్రసాదం పంపిణీ, ఉచిత పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు" తెలిపారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ శ్రమకు, పట్టుదలకు నిదర్శనమైన అపర భగీరథుని విగ్రహం కూడలిలో ఏర్పాటు చేయడం యువతకు స్ఫూర్తి నిచ్చినట్లవుతుందని, ఇది మంచి శుభపరిణామమన్నారు. జనసేన నేత ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ సగర బిడ్డలంతా విద్యా, ఉద్యోగ రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, శ్రీశైల దేవస్థానం సగర సత్రం అధ్యక్షులు పడమటి కృష్ణయ్య, కర్నూలు జిల్లా చెందిన డాక్టర్ గిడ్డయ్య, ఆరేపల్లి మల్లిఖార్జున, యాసం బాల శంకరయ్య , సంఘం కార్యవర్గ సభ్యులు, తదితరులు హాజరయ్యారు.





## వాసవి విద్యానికేతన్‌లో రక్షాబంధన్ వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 19)**

మార్కాపురంలోని వాసవి విద్యానికేతన్ నందు రాఖీ పూర్ణను సందర్భంగా రక్షా బంధన్ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. డైరెక్టర్, ప్రిన్సిపల్ రంగయ్య ఆధ్వర్యంలో పిల్లలకు రక్షా బంధన్ యొక్క ప్రాముఖ్యక, ఆవశ్యకత వివరించి ఒకరికొకరికి కంకణం కట్టించడం జరిగింది. అందరినీ వరుస క్రమంలో ఉంచి పురాణాలలో వివరాలను వెల్లడించి నేను నీకు రక్ష నువ్వు వాకు ? అనే నినాదంతో కంకణాలను కట్టించారు. మనం దేశానికి. ప్రతి ఒక్క విద్యార్ధి సహాయ, సహకారాలు అందించుకోవాలని, ఆపద సమయాలలో ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, ఆగస్టు 19)**

రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తికి తీవ్రంగా గాయపడిన సంఘటన నరసింగోలు గ్రామం సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కందుకూరు మండలం విక్కిరాలపేట గ్రామానికి చెందిన ఉన్న వి.కొండలరావు సొంత పనిపై కామేపల్లి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో రామచంద్రపురం నరసింగోల్ మధ్యలో రహదారిపై ఉన్న పశువును తగిలి వాహనంపై నుంచి క్రింద పడ్డారు. దాంతో తీవ్రమైన గాయాలు కావడంతో పరిసరాల్లో చూసిన వారు వెంటనే వైద్యశాలకు తరలించి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేసి ప్రాణాపాయం నుంచి కాపాడారు.

## ప్రతి ఒక్కరూ చదువుల్లో ఉన్నతంగా రాణించాలి

**మార్కాపురం సీఐ ఆవుల వెంకటేశ్వర్లు**



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, ఆగస్టు 19)**

ప్రతి ఒక్కరూ చదువుల్లో ఉన్నతంగా రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మార్కాపురం సీఐ ఆవుల వెంకటేశ్వర్లు విద్యార్థినులకు చెప్పారు. రాయవరంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు విషయాలపై వారికి సూచనలు చేశారు. వసతి గృహం పరిసరాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే తమకు గానీ లేదా డయల్ 100 గానీ వెంటనే ఫోన్ చేయాలని తెలిపారు.

## బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ వారి సేవలు ఎనలేనివి




**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 19)**

ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మెటీరియల్ బహూకరణ చేసిన బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ వారి సేవలు ఎనలేనివి. నేడు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల బాలుర ఉన్నత పాఠశాలలోని ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు హాజరవుతున్న 70 మంది విద్యార్థులకు 19 వేల రూపాయల విలువైన మెటీరియల్ పంపిణీ చేసినట్లు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాటి భాస్కర బాబు తెలియజేశారు. గత ఐదు సంవత్సరాలుగా బిగ్ హెల్ప్ ప్రాజెక్టు సహకారంతో జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నామని బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.కె సకినా తెలిపారు. ప్రాజెక్టు ద్వారా పిల్లల విద్యాభివృద్ధికి సహాయం అందిస్తున్న ప్రాజెక్టు ఛైర్మన్ ఎస్ కే చాంద్ పాషాకి బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీనగా రామారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## యానాది కాలనీలకు స్మశాన స్థలం కేటాయించండి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)**

సింగరాయకొండ మండలం సోమరాజు పల్లె, గ్రామంలోని బత్రాయి గుంట, నరసింహ స్వామి కాలనీలో సుమారు 100 కుటుంబాలు పైగా ఎస్టీ యానాదులు జీవిస్తున్నారని, ఆ గ్రామంలో ఎవరైనా చనిపోతే వారిని పూడ్చి వేసేందుకు స్మశాన స్థలం లేక ఇబ్బంది పడుతున్నారని, అదే గ్రామంలో సర్వే నంబర్ 504 లో 2.64 సెంట్ల ప్రభుత్వ భూమి కలదు. అట్టి ప్రభుత్వ స్థలాన్ని అనుకోని 100 యానాది కుటుంబాలు జీవిస్తున్నాయని, గతంలో ప్రభుత్వం ఈ వంద కుటుంబాలకు పట్టాలు ఇచ్చాయని, దాని ఆధారం చేసుకుని ప్రభుత్వం ఖాళీగా ఉన్న 2. 64 సెంట్లు భూమిని స్మశాన స్థలానికి ఇప్పించాలని కోరారు. అదేవిధంగా మా గుడిసెలు మీదుగా 33 కేవీ కరెంట్ లైన్ ఆఫ్ పోతుంది. దీని వల్ల మా ప్రాణాలకు హాని ఉండే అవకాశం ఉంది. దాన్ని తొలగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. అదేవిధంగా ఆ కాలనీలకు మంచి నీటి సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అనంతరం గ్రీవెన్స్‌లో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అన్ని సమస్యల పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కే. నాంచార్లు, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మ, యానాదులు కోటేశ్వరమ్మ, చెంచయ్య, పద్మ, కృష్ణయ్య, రాఘవులు, మాణిక్యమ్మ, కత్తి చిన్న అంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్పమ్మ కొలుపుల్లో పాల్గొన్న వైసీపీ ఇన్చార్జి దద్దాల



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 19)**

వాలిచర్ల పంచాయతీ పరిధిలోని మందిరెడ్డి పల్లిలో సగినాల వారి నాగర్పమ్మ కొలుపుల్లో కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, వైసిపి నాయకులు ఆదినారాయణ రెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలురెడ్డి, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మద్దిపాడు ఎస్ఐగా బి శివ రామయ్య




**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, ఆగస్టు 19)**

మద్దిపాడు ఎస్ఐగా శివ రామయ్య సోమవారం మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు విధులకు హాజరై జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై బి.శివ రామయ్య మాట్లాడుతూ మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపి ప్రజలకు అందుబా టులో ఉండి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి ప్రజల సమస్యలపై ఎలాంటి ప్రలోభాలాకు లోను కాకుండా పై అధికారుల సూచనల మేరకు నడుచుకొని విధులను పారదర్శకంగా నిర్వర్తిస్తామన్నారు.

## జంపాల మృతి కళా రంగానికి తీరని లోటు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)**

సీనియర్ రంగస్థల నటుడు జంపాల వెంకయ్య అకాల మరణం కళా రంగానికి తీరని లోటని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, యన్. టి. ఆర్. కళా పరిషత్ అద్యక్షులు ఈదర హరిబాబు అన్నారు. ఒంగోలు పట్టణ సాంస్కృతిక సంస్థల సమాఖ్య అధ్వర్యంలో మల్లయ్య లింగ భవనంలో వారి సంతాప సభ జరిగింది. ముందుగా అయన చిత్ర పటానికి పూలు వేసి ఆయనకు ఘన నివాళులర్పించారు. అలాగే జంపాల వెంకయ్యతో ఉన్న అనుబంధాన్ని పట్టణ కళాకారులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న), పాటిబండ్ల ఆనంద రావు, ధేనువకొండ సుబ్బయ్య, అంగలకుర్తి ప్రసాద్, అన్నమనేని ప్రసాద్, పొన్నూరి శ్రీనివాస్, రజిత మూర్తి, కర్నాటి అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# వరదయ్యపాలెంలో గంజాయి బ్యాచ్ ఆగడాలు

## నిషా మైకంలో కత్తులతో దాడులు

**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, ఆగస్టు 19)**



ఒక్క దమ్ము గాల్లో తేలుస్తుంది. ఒక్క సిగరెట్ ఫుల్ కిక్కు ఇస్తుంది. ఈ అలవాటుతోనే యువత మత్తు లోయలో పడిపోతుంది. పక్కదారి పట్టి నిషా మైకంలో తేలిపోతుంది యువతనే టార్గెట్ గా అక్రమార్కులు తిరుపతి జిల్లా వరదయ్యపాలెంలో గంజాయి ప్యాకెట్లు సరఫరా చేస్తున్నారు. దీంతో గంజాయి మత్తులో తేలుతున్న గంజాయి బ్యాచ్ ఆగడాలు రోజు రోజుకి శృతిమించుతున్నాయి. గంజాయి మత్తులో గత కొన్ని నెలలుగా గంజాయి బ్యాచ్ వీర విహారం చేస్తోంది. స్థానికులతో గొడవలు పడుతోంది. ఎదురు ప్రశ్నిస్తున్న వారిపై గంజాయి బ్యాచ్ దాడులకు పాల్పడుతోంది. తాజాగా వరదయ్యపాలెం మండల కేంద్రంలోని ఇందిరానగర్ గ్రామంలో శ్రీను అనే యువకుడు పై గంజాయి మత్తులో ఉన్న మరో యువకుడు కత్తితో దాడి చేసి గాయపరిచాడు, అడ్డుకోపోయిన మరో యువకుడిపై సైతం కత్తితో దాడికి తెగబడ్డాడు. దీంతో కళ్ళు, చేయి, తలపై బలమైన గాయాలైనట్లు బాధితులు పేర్కొన్నారు. గంజాయి క్రయవిక్రయాల్లో తలెత్తిన వివాదమే ఈ ఘర్షణకు కారణంగా చర్చ నడుస్తుంది. గంజాయి మత్తులో గంజాయి బ్యాచ్ రోడ్డుపై నానా హంగామా సృష్టిస్తున్నారని అర్థరాత్రి స్థానికులను భయాందోళనలకు గురి చేస్తున్నరని ఇదేంటని ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రశాంతతకు పేరుగాంచిన వరదయ్యపాలెం మండలంలో చాప కింద నీరుల ప్రవహిస్తున్న గంజాయి జరగబోయే దారుణాలను ముందుగానే హెచ్చరిస్తున్న పోలీసుల వల్లమాలిన నిర్లక్ష్యం పెను ప్రమాదాలకు సాక్షి భూతంగా నిలుస్తుందనడంలో అనుమానమే లేదు ముఖ్యంగా మండలంలోని పలు ప్రాంతాల నుంచి సమీపంలో ఉన్న సూళ్లూరుపేటలో విద్యను అభ్యసించే ఇంటర్మీడియట్ ఆ పైస్థాయి విద్యార్థులను మత్తులో ఈ మాఫియా ముంచెత్తుతోందని సమాచారం కొన్ని ఇంజనీరింగ్ కాలేజీల్లో జోరుగా గంజాయి మాఫియా దందా సాగుతొందని గంజాయి దమ్ము కొడుతున్న ప్రతి వంద మందిలో 70 మంది విద్యార్థులే ఉంటున్నట్లు ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ లోని ఓవిభాగం గంజాయి వినియోగంపై నిర్వహించిన సర్వేలో వెల్లడైన చేదు నిజం, గంజాయి మత్తుకు అలవాటు పడుతున్న విద్యార్థులు క్రమంగా డ్రగ్స్‌వైపు మళ్లుతున్నారని, ఈ సర్వేలో తేటతెల్లమైంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన సత్యవేడు తాలూకాలో రంకెలేస్తున్న గంజాయి మాఫియాను కూకటివేళ్ళతో సహా పెకిలించాలని ప్రజలు ముక్తకంఠంతో నినదిస్తున్నారు.

# వెలుగొండ ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత జగన్‌రెడ్డికి లేదు

### జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ ఎరిక్షన్ బాబు

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 19)**



యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డికి వెలుగొండ ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత లేదని పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేసి పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును పూర్తయినట్లు ఈ ప్రాంత ప్రజలను నమ్మబలకాలని చూశాడని ఎద్దేవా చేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద 2019లో 18 లక్షల ప్యాకేజీ ఇస్తామని వెలుగొండ ముంపు నిర్వాసితులకు మాయమాటలు చెప్పి ఇప్పటికి ఇవ్వకుండా వాళ్ళను నట్టేట ముంచావన్నారు. కేంద్ర ప్రభుత్వం జలవనరులశాఖ గెజిట్‌లో వెలుగొండ ప్రాజెక్టు చేర్చమని పదేపదే అడిగిన స్పందించని మీరు ఆ రోజు మేము ప్రతిపక్షంలో ఉండి కూడా కేంద్రాన్ని కోరి ఢిల్లీకి వెళ్లి వెలుగొండ ప్రాజెక్టును గెజిట్‌లో చేర్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. తూతూ మంత్రంగా పూర్తికాని ప్రాజెక్టు పూర్తైనట్లు చూపించి ప్యాలెస్‌లో కూర్చొని ట్వీట్లు చేసి వెలుగొండ ప్రాజెక్టు గురించి మాకు గుర్తుచేయడం హాస్యాస్పదమన్నారు. వెలుగొండ ప్రాజెక్టు గురించి జగన్‌రెడ్డికి మాట్లాడే అర్హతే లేదని, పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేసిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని ఎరిక్షన్ బాబు ధ్వజమెత్తారు.

## విద్యుత్ షాక్‌తో గొర్రెల కాపరి, మేకలు మృతి

**(షన్ముఖ వెలుగు, బేస్తవారపేట, ఆగస్టు 19)**

మండలంలోని సింగర్ పల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ షాక్‌తో రెండు మేకలు, గొర్రెల కాపరి మృతి చెందారు. బోరుబావి స్టాటర్‌కు షార్ట్ సర్క్యూట్ ఆయా వైర్లు ముల్లకంచకు సప్లయి కావడంతో గొర్రెల మేతకై వెళ్లిన కాపరి చనిపోయినట్లు గ్రామంలో తెలిసింది. మృతుని పేరు నారు రవి తండ్రి సోమయ్యగా గుర్తించారు.



## నూతన బస్ సర్వీస్‌ను ప్రారంభించిన మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 19)**

మాచర్ల పట్టణంలోని బస్టాండ్‌లో నూతన బస్ సర్వీస్ ను నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజనలో భాగంగా మనకు కేంద్ర ప్రభుత్వం ఎయిమ్స్ వైద్యశాలను కేటాయించారు. దీనిని మంగళగిరి వద్ద రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది పల్నాడు ప్రాంతంలోని చాలామంది ప్రజలకు ఎయిమ్స్ వైద్యశాల అనేది ఒకటి ఉందని కూడా తెలియదన్నారు. ఈ వెనుకబడిన పల్నాడు ప్రాంత ప్రజలు వైద్య సేవలకు అనుకూలంగా ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు సహకారంతో మాచర్ల బస్ స్టేషన్ నుంచి నేరుగా ఎయిమ్స్ వైద్యశాల వరకు బస్సు సర్వీస్ ఏర్పాటు చేయటం ఆనందదాయకమన్నారు. ఎయిమ్స్ వైద్యశాలలో నామమాత్రపు ఫీజులతో మంచి వైద్యం అందిస్తారని, దీనిని పల్నాడు ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. బస్ సర్వీస్ ఏర్పాటు చేసిన డిపో మేనేజర్ రెంటాల పిచ్చయ్యని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుర్రి శివారెడ్డి, మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు, శాంతి నేరెళ్ల, వీరాస్వామి, వజ్రం నాయక్, శివ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించిన డాక్టర్ మొర్రి పిచ్చయ్య




**(షన్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 19)**

రాచర్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యడవల్లిలో చదువుతున్న విద్యార్థులను చదువు పట్ల అభిరుచిని పెంపొందించుటకు గత ఏడాది వార్షిక పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి అందించారు. తాను ఈ పాఠశాలలో పూర్వ విద్యార్థిగా ఉండి చదువుకొని హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. వీరు గత 15 ఏళ్ల నుంచి ప్రోత్సాహక బహుమతులను ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. 6 నుంచి పదో తరగతి వరకు అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్. గౌస్ భాషా, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దుగ్గాని. శ్రీనివాసులు , దాత మొర్రి పిచ్చయ్య, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని అత్యధిక మార్కులు వచ్చిన వారిని అభినందించారు. బహుమతులు పొందిన విద్యార్థులు దాతకు ధన్యవాదాలు తెలిపారు.

## రాఖీ అంటే రక్షణ









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)**

రాఖీ అంటే రక్షణ అని అర్థం. రక్షా బంధన్ లో రక్ష అంటే రక్షించడం, బంధన్ అంటే సూత్రం అని అర్థం. అందుకే ప్రతి ఒక్క సోదరీమణి తమ సోదరులకు రక్ష సూత్రం(రక్షా బంధన్) కడతారు. తమ సోదరులందరూ అన్ని పనుల్లో విజయం సాధించాలని కోరుకుంటారు భాగంగా సోమవారం తమ అన్నలు అశోక్, బ్రహ్మానాయుడు, అరవింద్‌కి తన చెల్లెలు నరసమ్మ ఈశ్వరమ్మ రాఖీ కట్టడం జరిగింది. అలాగే తమ్ముడైన అశోక్‌కి అక్క కోటేశ్వరి రాఖీ కట్టింది.

## సిఎం చంద్రబాబుకు రాఖీ శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, కోవూరు, ఆగస్టు 19)**

కోవూరు శాసనసభ సభ్యురాలు ప్రశాంతిరెడ్డి సోమశిల జలాశయ పరిశీలనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు పుష్పగుచ్ఛం ఇచ్చి అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం రక్షా బంధన్ సందర్భంగా సిఎం చంద్రబాబుకి రాఖీ కట్టి తమ ఆత్మీయత చాటారు.

## సిఎంను కలిసిన చేజర్ల



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 19)**

నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సోమశిలలో టిడిపి నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా ఆయనకు స్వాగతం పలికారు.

## 20న మండల సర్వసభ్య సమావేశం

**(షన్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 19)**

మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 20న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య అధ్యక్షత మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాజ్ కుమార్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు, సర్పంచులు, జెడ్పిటిసిలు, అధికారులు హాజరుకావాలని కోరారు.

## త్వరలో నెల్లూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జనవాణి

**జనసేన నాయకుడు గునుకుల కిషోర్**




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 19)**

సామాన్యుడి గళం జనసేన.... చిన్న చిన్న సమస్యలకి తల్లడిల్లి పోయే సామాన్యలకు అండగా జనవాణి కార్యక్రమం ప్రారంభించి అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారు ప్రజల గుండెల్లో చిరస్థానాన్ని సాధించి సమస్య సాధించగలిగే ఒకే ఒక్క నాయకుడు పేదల తరఫున నిలబడగల నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. అది జనసేన పార్టీ వలనే అని బలంగా నమ్ముతున్నారు. పలు సమస్యలు జనసేన పార్టీ దృష్టికి వచ్చి వాటి పరిష్కార దిశగా ప్రయాణిస్తున్న తరుణంలో జాతీయ మీడియా ప్రతినిధి కాంఫ్లిక్ట్ మేనేజ్మెంట్ హెడ్, జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ గారి సూచనలతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జనవాణి నెల్లూరు జిల్లా కార్యాలయం, గోమతి నగర్ నందు త్వరలో ప్రారంభం కానుంది. మీ సమస్యలు ఏవైనా జనసేన కార్యాలయంలోకి వచ్చి తెలుపవచ్చు.ప్రజా ప్రభుత్వ నాయకులు దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కార మార్గాలను కనుక్కొని సామాన్యుడు సైతం స్వేచ్ఛగా తిరగగలిగిన సమ సమాజ స్థాపన కోసం పోరాడుతామన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే పాశం



**(షణ్ముఖ వెలుగు, గూడూరు, ఆగస్టు 19)**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ శ్రీ సిటీ నందు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని రేణిగుంట ఎయిర్ పోర్ట్ నందు సోమవారం పుష్పగుచ్ఛం ఇచ్చి, మర్యాదపూర్వకంగా కలిసి గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని కోరినట్లు తెలిపారు.

## ఎడమకలు ఫ్యాక్టరీలో చోరీ

**ఘటనలో దర్యాప్తు ముమ్మరం**



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 19)**

ఎడమకల్లు లో జరిగిన చోరీ ఘటనపై దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు. క్లూస్ టీం ని రంగంలోకి దించి దొంగల వేలిముద్రలను పోలీసులు సేకరించారు. కొమరోలు మండలం ఎడమకల్లు గ్రామ సమీపంలోని శ్రీ లక్ష్మీ నారాయణ ఇండస్ట్రియల్ ఫ్యాక్టరీలో భారీ చోరీ జరిగింది. ఫ్యాక్టరీలోని మేకులు బైండింగ్ వైర్లు తయారు చేసే 17 భారీ మోటర్లను గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. అంతేకాకుండా ఫ్యాక్టరీలోని 500 కేజీల మేకులను ఫ్యాక్టరీ కి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ఫార్మర్ ని పగలగొట్టి అందులో ఉన్న రాగి వైరుని చోరీ చేశారు. ఫ్యాక్టరీ నష్టాల బాటలో ఉండడంతో 15 రోజులుగా ఫ్యాక్టరీని మూసివేసి ఉన్నట్లుగా ఫ్యాక్టరీ యజమాని రమణా వెల్లడించారు. సుమారు 40 లక్షల రూపాయలు విలువ చేసే వస్తువులను దొంగలు చోరీ చేసినట్లుగా ఫ్యాక్టరీ యజమాని వెల్లడించారు.

# పల్లెలో రైతుకు అందుబాటులో ఫెర్టిలైజర్స్



**(షణ్ముఖ వెలుగు, మర్రిపాడు, ఆగస్టు 19)**

జాతీయ రహదారికి రెండు కిలోమీటర్ల దూరంలో ప్రయాణానికి అనుకూలంగా సౌకర్యం లేని సరిహద్దు గ్రామం అయినా పడమటి నాయుడు పల్లి గ్రామంలో వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న చుంచులూరు పడమటి నాయుడుపల్లి పంచాయితీ గ్రామాల రైతులుకు అవసరమైన రసాయన ఎరువులు కొనడానికి అటు బద్వేల్ కు ఇటు మర్రిపాడు కు వెళ్ళవలసి వచ్చేది ఈ లాంటి పరిస్థితిలో నిస్వార్ధంగా భూమిని నమ్ముకొని చమటను ధారపోసి పంటలు పండించి అన్నం పెడుతున్న రైతులకు తీపి కబురు అందింది పంటలకు అవసరమయ్యే ఫెర్టిలైజర్స్ కొరకు పట్టణం వెళ్లే కష్టం తప్పింది.పడమటి నాయుడు పల్లి గ్రామంలో ఎల్‌జిఎం ఆగ్రో ఏజన్సిస్ పేరున ఎరువులు, పురుగు మందుల దుకాణాన్ని స్థానికుడు గిన్నె వెంకటరమణయ్య కొత్తూరు బి సి కాలనిలో వారం రోజుల క్రితం ప్రారంభించారు. ఈ సందర్భంగా దుకాణ యజమానికి గ్రామస్తులు శు భాకాంక్షలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండే ధరల్లో ఎరువులు, పురుగు మందులను సకాలంలో అందుబాటులో ఉంటాయని గిన్నె వెంకటరమణ రైతులకు తెలియజేస్తున్నారు ప్రముఖ కంపెనీలకు చెందిన రసాయన ఎరువులు సరసమైనా ధరలకు తమ దగ్గర లభిస్తాయని పట్టణంలో ధరలకంటే పది రూపాయలు తక్కువగా అందిస్తున్నట్లు తెలియజేస్తున్నారు. విద్యావంతుడు, మరియు రెండు దశాబ్దాల వ్యవసాయ అనుభవంఉన్న వెంకటరమణ ప్రభుత్వ అనుమతులు పొంది పల్లెల్లో ఫెర్టిలైజర్స్ (రసాయన ఎరువులు )రైతులకు అందుబాటులో ఉంచడం రైతులపై తనకు ఉన్న విశ్వాసమే నని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## కీర్తి మెడికల్ స్టోర్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 19)**

గిద్దలూరు పట్టణంలోని క్లబ్ రోడ్డు సమీపంలో నరవ గ్రామానికి చెందిన ఈదుల రాజీవ్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన "కీర్తి మెడికల్ స్టోర్స్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మెడికల్ స్టోర్స్‌ను పరిశీలించి మంచి లాభాలతో, ప్రజల మన్ననలతో ముందుకు సాగాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

**ఎస్పీ ఏఆర్ దామోదర్**

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 69 ఫిర్యాదులు**




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్ట్ 19)**

జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంను ఎస్పీ గారు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన ఫిర్యాదిదారుల యొక్క వ్రాతపూర్వక వినతులను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆ ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోని బాధితులకు న్యాయం అందించాలని, ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో ఫిర్యాదులు పరిష్కారించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ, ఆర్థిక తగాదాలు, కుటుంబ సమస్యలు, అత్తరింటి వేదింపులు, జాబ్ మోసాలు మొదలగు ఫిర్యాదులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీని వాసరావు, ఒంగోలు దిశ సీఐ షేక్ ఖాజావలి, ప్యానెల్ అడ్వొకేట్ బివి.శివరామకృష్ణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.




## పాఠశాల సముదాయం సందర్శన



**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 19)**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాకర్లలో జరుగుతున్న పాఠశాల సముదాయాన్ని ప్రకాశం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ యం రమేష్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా సముదాయంలో ఉన్నటువంటి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల సముదాయాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ కు సూచించారు. ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా ఒక ప్రణాళిక ప్రకారం పాఠశాలలో విద్యార్థులకు బోధించాలని, పాఠ్యప్రణాళికలు బోధనోపకరణాలు కచ్చితంగా ఉపయోగించాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. విద్యాప్రవేశ్ కార్యక్రమంలో పాఠశాలలో జరుగుతున్న తీరును ఆయన ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల బి డి కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జనార్దన్‌కి రాఖీ కట్టిన తెలుగు మహిళలు






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)**

రాఖీ పౌర్ణమి సందర్భంగా ఒంగోలు నగర తెలుగు మహిళలు పట్టణంలోని ఎమ్మెల్యే దామచర్ల నివాస గృహంలో ఎమ్మెల్యే జనార్దన్ రావుకు రాఖీ కట్టి, స్వీట్లు తినిపించి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్లు, తెలుగు మహిళలు ఆర్ల వెంకటరత్నం, పెద్దిశెట్టి వరలక్ష్మి, బోన దుర్గ, నాళం నరసమ్మ, కామరాజు గడ్డ కుసుమకుమారి, గంగవరపు పద్మ, కొక్కిలిగడ్డ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనలో అబ్దుల్ అజీజ్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 19)**

నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సోమశిల హెలిప్యాడ్ వద్ద నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పలికారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ చంద్రబాబు, జిల్లా మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావ్య కృష్ణా రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కురుగొండ్ల రామకృష్ణ, పాశిం సునీల్ కుమార్ లతో కలిసి సోమశిల జలాశయాన్ని పరిశీలించారు. అనంతరం రైతులతో నిర్వహించిన ప్రజవేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం కోవూరు మైనార్టీ అధ్యక్షులు మసూద్ వాయునాడ్ బాధితులకు 2.5 లక్షలు విరాళం ఇచ్చారు. ఆ చెక్కును అబ్దుల్ అజీజ్ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలిసి చంద్రబాబుకు అందచేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఉలవపాడు డిగ్రీ కళాశాలకు పూర్వ వైభవం వచ్చేనా?









**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 19)**

మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల 1985 సంవత్సరంలో స్థాపించబడింది. దాదాపు 40 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఈ కాలేజీలో పూర్వం నుండి వేలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత పదవులు సాధించారు. అటువంటి పూర్వ వైభవం గల ఈ కాలేజీలో ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య 30 మంది కూడా లేరు. అన్ని డిగ్రీ గ్రూపులు అన్ని సబ్జెక్టులకు లెక్చరర్లు ఎగ్జామ్స్ సెంటర్ ఉన్న డిగ్రీ కాలేజీలో విద్యార్థులు చేరక పోవడానికి కారణం సరైన హాస్టల్ వసతి లేకపోవడం, సరైన రోడ్డు మార్గం లేక చుట్టూ చిల్లా చెట్లు, చెత్త చెదారం చుట్టుపక్కల వారు రోడ్డు మీద బహిర్భూమికి వెళుతున్నారు. ఈ దుర్వాసన బరాయించలేక విద్యార్థులు ఆ ఇరుకు రోడ్డు మార్గం గుండా వెళ్ళటానికి ముక్కలు మూసుకొని వెళుతున్నారు. దీని దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ వారు తగు చర్యలు తీసుకోవాలని కళాశాలకు పోవడానికి సరైన రోడ్డు మార్గం కల్పించాలని గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శినీ కాలేజీ విద్యార్థులు, వాళ్ళ తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. అదేవిధంగా డిగ్రీ కాలేజ్ పక్కన జగనన్న కాలనీ నిర్మాణంలో ఉంది కొన్ని కారణాల వల్ల కాలనీ నిర్మాణం ఆపేయడంతో దాన్ని అదునుగా చేసుకుని చుట్టుపక్కల వ్యక్తులు కొంతమంది కాలనీలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. దీని దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ వారు వారిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కుమారుడు జ్ఞాపకార్థం సేవ చేయడం అభినందనీయం





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 19)**

కుమారుడు జ్ఞాపకార్థం సేవ చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరూ సేవ చేయడం అలవాటు చేసుకోవాలని పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు అన్నారు. ఒగ్గినబోయిన మదన్ కుమార్ యాదవ్ జ్ఞాపకార్థము వారి తల్లిదండ్రులు మల్లికార్జున,రవణమ్మ, వారి కుటుంబ సభ్యులు కనిగిరి పట్టణంలోని ఎస్కెఆర్ మానసిక పాఠశాలలో ఆదివారం గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ అకాలంగా మా కుమారుడు మాకు దూరమైనా మా బాబు జ్ఞాపకార్థం ఈ పాఠశాలలో సేవ చేయటం మాకు అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అలాగే బాలల మనోవికాసంకు ఆటవస్తులు కొనుగోలు నిమిత్తం వెయ్యి రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మదనమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట ఎస్ఐగా వేటూరి బ్రహ్మనాయుడు



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జి, ఆగస్టు 19)**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నూతన ఏస్ఐగా వేటూరి బ్రహ్మనాయుడు సోమవారం బాధ్యతలు చేపట్టారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న ఉత్తమ పోలీస్ అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పోలీస్ వృత్తిలో ఉత్తమ విలువలు కలిగిన అధికారిగా ఉన్నత స్థాయి అధికారులుచే గుర్తింపు పొందిన ఎస్సై వేటూరి బ్రహ్మనాయుడు అన్నారు. వృత్తిపట్ల నిబద్ధత నిజాయితీ ఫ్రెండ్లీ పోలీస్ తోపాటు శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తూ అసాంఘికగా కార్యకలాపాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తూ శభాష్ పోలీస్
అంటే ఇలా ఉండాలని, అందరి నోట జేజేలు అందుకుంటూ గ్రేట్ పోలీస్ అధికారిగా గుర్తింపు పొందిన ఎస్సై వేటూరి బ్రహ్మనాయుడు అన్నారు. స్వాతంత్ర దినోత్సవం నాడు ఉత్తమ పోలీస్ అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకుని తన వృత్తిలో మరింత బాధ్యతగా విధులు నిర్వహించేందుకు సూళ్లూరుపేట నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వేటూరి బ్రహ్మనాయుడు గత ఏడాది సూళ్లూరుపేటలో ఏస్ఐగా సుమారు నాలుగు నెలల పాటు విధులు నిర్వహించి ఉన్నారు.

# మర్రిపాడు రైతులకు తీపికబురు చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**(షణ్ముఖ వెలుగు, మర్రిపాడు, ఆగస్టు 19)**

సోమశిల పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు మర్రిపాడు మండల రైతులకు శుభవార్త చెప్పారు. సోమశిల నుంచి మర్రిపాడు ప్రాంత రైతులకు నీరు అందించేందుకు మర్రిపాడు మండలంలోని పడమటి నాయుడు పల్లి, పొంగూరు వద్ద నిలిచిపోయి ఉన్న సోమశిల హై లెవెల్ కెనాల్ పనులను ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ప్రజా వేదిక సభలో సీఎం చంద్రబాబు తెలిపారు.



# వైసీపీ నాయకుడు పంది నాగేశ్వరావుపై చర్యలు తీసుకోవాలి

## తహసీల్దార్, ఎస్ఐని కోరిన బాధితులు

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్ఛార్జి, ఆగస్టు 19)**

పుల్లలచెరువు మండలం కొమరోలు గ్రామానికి చెందిన మండల వైసీపీ యూత్ కన్వీనర్ పంది నాగేశ్వరావుపై చర్యలు తీసుకోవాలని యర్రగొండపాలెంకు చెందిన ధర్నింగుంట్ల సత్యనారాయణ, పాలూరి సత్యం సోమవారం పుల్లలచెరువు తహసీల్దార్, ఎస్ఐని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ధర్ని గుంట్ల సత్యనారాయణ, పాలూరి సత్యంకు పుల్లల చెరువు మండలం కొమరోలు రెవిన్యూ గ్రామంలో 66.1/1, సర్వే నెంబర్ లో4-48 సెంట్లు,66 1/2 సర్వే నెంబర్ లో4-25 సెంట్లు పొలం1991వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసింది. మాకు పట్టాదారు పాసుపుస్తకాలు ఆన్‌లైన్‌లో కూడా మా పేరు మీద ఉన్నాయని, అయితే కొమరోలు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు పంది నాగేశ్వరరావు మా పొలంలోకి దౌర్జన్యంగా ప్రవేశించి మేము వేసిన కంది పంటను నాశనం చేశాడని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

